



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 102, పేజీలు - 08

ఆదివారం, జులై 11, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


బంగ్లాదేశ్‌లో ఎదురుతిరిగిన

## హిందువులు

**- వేలాదిగా రోడ్లపైకి వచ్చి నిరసనలు**



**ఢాకా (ప్రశ్న న్యూస్)** రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా చెలరేగిన అల్లర్లు బంగ్లాదేశ్‌లో ఇప్పటికీ చల్లారడం లేదు. ప్రధానమంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వంపై మొదలైన ఈ ఆందోళనలు.. ప్రభుత్వాన్ని కూలగొట్టి, షేక్ హసీనాను దేశం విడిచి పారిపోయేలా చేసినా బంగ్లాదేశ్‌లో మాత్రం రణరంగం కొనసాగుతూనే ఉంది. ఇక నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినా నిరసనలు మాత్రం ఆగడం లేదు. అయితే ఈ అల్లర్లు కాస్తా మతం రంగు పులుముకుంటున్నాయి.

6లో ▶

### తెలంగాణ పీసీసీ చీఫ్ పీఠంపై

# అదే పీఠముడి

**- రేవంత్ మాట నెగ్గుతుందా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఏ పంచాయతీ తేలడం లేదు. ఏ ఒక్క పదవి ఎవరికి ఇవ్వాలన్నా ఎన్నోపంచాయతీలు తెర ముందుకు వస్తున్నాయి. ఈ కారణంగా ఎవరికీ ఎలాంటి పదవులు ఇవ్వలేకపోతున్నారు. టీపీసీసీ చీఫ్ గా పదవి కాలం పూర్తయినా ఇంకా ముఖ్యమంత్రి కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డినే కొనసాగుతున్నారు. ఆయన పీసీసీ చీఫ్ ను నియమించాలని ఆయన పేర్లు ఆయన ఇచ్చి వచ్చారు. గత నెలలో ఫైనల్ అయ్యారని అనుకున్నారు. కానీ చివరికి ప్రకటన మాత్రం రాలేదు. ఇంకా ఆలస్యం చేస్తే పార్టీకి నష్టమన్న అభిప్రాయం వినిపిస్తూండటంతో అశావహులు మళ్లీ ఢిల్లీ ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

**తాను చెప్పిన వారినే నియమిస్తారని రేవంత్ ఆశాభావం**

తెలంగాణ పీసీసీ అధ్యక్ష రేసులో నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తన సూచన, సలహాలకు అధిష్టానం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంని రేవంత్ భావిస్తున్నారు. అందుకే రకరకాల సామాజిక సమీకరణాలను పరిశీలించి ఆయన పేర్లను సిఫారసు చేశారు. ఎస్సీ వర్గీకరణపై తాజాగా సుప్రీంకోర్టు

6లో ▶



ఎస్సీ, ఎస్టీలకు

## క్రిమీలేయర్ వర్తింపు

**- కేంద్రం సంచలన నిర్ణయం**

- ఎస్సీ వర్గీకరణకు సమ్మతిస్తూ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు
- క్రిమీలేయర్ అంశంపై సూచనలు చేసిన ధర్మాసనం
- రాజ్యాంగం ప్రకారం ముందుకెళ్లాలని కేంద్రం నిర్ణయం




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎస్సీ, ఎస్టీలకు సంపన్న శ్రేణిని (క్రిమీలేయర్) విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఎస్సీ, ఎస్టీలకు క్రిమీలేయర్ వర్తింపు జేయకూడదని శుక్రవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోరాదని నిర్ణయించినట్టు పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 'ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఆగస్టు 1న తీర్పు ఇచ్చింది ఇందులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై న్యాయస్థానం కొన్ని సూచనలు చేసింది. ఈ అంశంపై మంత్రివర్గ సమావేశంలో విస్తృత చర్చ

6లో ▶

## తెలంగాణపై చంద్రబాబు ఫోకస్

**- తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక భేటీ**

**- రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై స్పష్టత**



**అమరావతి / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై మరోసారి ఫోకస్ పెట్టారు. గతంలో తెలంగాణపై ఓసారి పట్టు కోల్పోయాక తిరిగి దాన్ని అందుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు మధ్యలో కాంగ్రెస్ తోనూ జత కట్టినా ఫలితం లేకపోయింది. దీంతో గతేడాది తెలంగాణ ఎన్నికలకు దూరంగా ఉండిపోయారు. అయితే తన శిష్యుడు రేవంత్ రెడ్డి గెలుపు కోసమని కొందరు, బీజేపీ కోసమేనని మరికొందరు వ్యాఖ్యానించారు. అయినా బాబు మాత్రం నోరు మెదపలేదు. ఈ నేపథ్యంలో శనివారం టీటీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. మరోసారి తెలంగాణపై ఫోకస్ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారికి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదు, నియామకాలతో పాటు కీలకమైన టీటీడీపీ అధ్యక్షుడి ఎంపిక కోసం కూడా త్వరలో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాదు ప్రతీ వారం రెండు రోజుల పాటు తెలంగాణలో ఉండాలని చంద్రబాబు నిర్ణయించారు. అలాగే శనివారం టీటీడీపీ భేటీలో చంద్రబాబు

6లో ▶

## తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

**- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ అందజేత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నారు. రాష్ట్రానికి పలు రంగాల్లో పెట్టుబడులతో పాటు సాంకేతిక సాయంపై సైతం పలు అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలో కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి తెలంగాణ ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని తాజాగా సందర్శించింది.

స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రతినిధుల టీమ్ సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్ లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చించారు.

**స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి తెలంగాణ ఆహ్వానం**

తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని ఆహ్వానించింది. అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం, ఆ యూనివర్సిటీ ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే దానిపై సమావేశంలో ప్రతిపాదించారు. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి అవకాశాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను తెలంగాణలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వారితో షేర్ చేసుకున్నారు. స్టాన్‌ఫోర్డ్ ప్రతినిధులతో సమావేశం అనంతరం

6లో ▶

చంద్రబాబూ జాగ్రత్తగా

## చదువుకోండి

**- సీఎంకు జగన్ ట్వీట్**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ కూటమి ప్రభుత్వంపైనా, సీఎం చంద్రబాబు నాయుడు పైనా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. హామీల అమలు గురించి పదే పదే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్ జగన్ ఈసారి ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ సుధీర్ఘమైన ట్వీట్ వదిలారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ టెన్ అంటూ హామీలు గుప్పించిన చంద్రబాబు ఇప్పుడు అప్పులు, వడ్డీలు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే ప్రజల పక్షాన వైసీపీ నిలదీస్తుందని స్పష్టం చేశారు. " చంద్రబాబు గారూ ఎన్నికలప్పుడు ఈ రాష్ట్రం బాధ్యత నాది అన్నారు. పైపెచ్చు రాష్ట్రానికి రూ.14లక్షల కోట్ల అప్పులున్నాయని, అయినా సంపద సృష్టిస్తానని, హామీలకు గ్యారెంటీ నాదే అని

6లో ▶

## ప్రైవేటు స్కూళ్లలో ఈడబ్ల్యూఎస్ కోటా

**- సుప్రీంకోర్టు కీలక ఆదేశం**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చినా ప్రైవేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు సీట్లు కేటాయించేందుకు పలు చోట్ల నిరాకరిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూల్లకు కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రైవేటు స్కూళ్లు ఇలా విద్యా హక్కు చట్టం కింద 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ జారీ చేసిన ఉత్తర్వులు కలకలం రేపాయి. దీనిపై స్పందించిన బోంబే హైకోర్టు

6లో ▶

## బతుకమ్మ కానుకపై

### రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

- బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ నిలిపేయనున్న రేవంత్ సర్కార్
- బతుకమ్మ చీరల స్థానంలో ఎదైనా బహుమతి ఇవ్వాలని యోచన
- నగదు రూపంలో ఇవ్వాలా, గిఫ్ట్ రూపంలో ఇవ్వాలా అని సమాలోచనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ పండుగ తెలంగాణ

6లో ▶

## కొత్త రేషన్ కార్డుల జారీపై బిగ్ అప్డేట్

**- మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో సబ్ కమిటీ సమావేశం**

**- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ

6లో ▶

## సుంకిశాల ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

**- రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సుంకిశాల ప్రమాదానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణ చేశారు. మున్సిపల్ శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నది సీఎం రేవంత్ అని పేర్కొన్నారు. సుంకిశాల ప్రమాదంపై జ్యుడీషియల్ విచారణ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ నిర్మాణ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సైతం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు సంధించారు.

**- సుంకిశాల ప్రమాదానికి బాధ్యులు ఎవరో.?**

కోట్లాది రూపాయల నష్టం జరిగినా, సుంకిశాల ప్రమాదాన్ని చిన్నదిగా చూపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రమాదాన్ని చిన్నది అంటూ కప్పిపుచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు ? సుంకిశాల ప్రమాదానికి బాధ్యులు ఎవరో తెలుపాలని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇష్టరీతిన పనులు

6లో ▶



## ధర్పల్లిలో ఆరోగ్యమేలకు విశేష స్పందన



దర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో ఆరోగ్యమేళా లో 128 మంది రోగులకు వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యులచే ప్రతినెల రెండవ శనివారం రోజున ఆరోగ్య మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆరోగ్యమేల కు విశేష స్పందన లభించిందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మౌనిక అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్త్రీ వైద్య నిపుణులు,శస్త్ర చికిత్స (జనరల్ సర్జన్) ప్రత్యేక వైద్యులచే ఆరోగ్యమేళా నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్యమేళాకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు.ఇందులో స్త్రీ సంబంధించిన 76 మందికి ,శస్త్ర చికిత్స (జనరల్ సర్జన్) సంబంధించిన సమస్యల గురించి 52 మందికి ప్రత్యేక వైద్యులచే మొత్తం 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులను ఉచితంగా ,ఎవరికైనా ఎక్కువ ఇబ్బంది ఉంటే నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి చూపించుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మౌనిక, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ రమ్య, శస్త్ర చికిత్స (జనరల్ సర్జన్) వైద్య నిపుణులు డాక్టర్ నికిత , నర్సింగ్ ఆఫీసర్ అరుణ లత, సృజన, పీహెచ్ఎన్ మేరీ, సిబ్బంది కృష్ణ, జయ, వాజిదస సంతోష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ పేరుతో చెట్లు నరకడం బాధాకరం

### ఉమ్మడి మెదక్ జిల్లా హెచ్ఆర్సీ అధ్యక్షుడు మెట్టు శ్రీధర్



పటాన్ చెరు (ప్రశ్నన్యూస్) నేషనల్ హైవే 65 రోడ్డు విస్తరణ పేరుతో చెట్లను నరికేయడం దురదృష్టకరమని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.మదీనాగూడ నుండి సంగారెడ్డి వరకు హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటం ఆనందించదగ్గ విషయమే అయినా ఎన్నో ఏళ్లుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లను తొలగించడం భాధాకరం అన్నారు ఒక చిన్న మొక్క వృక్షంగా మారడానికి సంవత్సరాల సమయం పడుతుందని కానీ దానిని తొలగించడానికి మాత్రం క్షణ కాలం పడుతుందన్నారు.తాను అభివృద్దికి వ్యతిరేకం కాదని కానీ అభివృద్ధి పేరిట చెట్లను తొలగించి పర్యావరణానికి ముప్పు వాటిల్లేలా చేయడం సరికాదని మెట్టు శ్రీధర్ అన్నారు.వీలైతే చెట్లను నరికేయకుండా నూతనంగా వచ్చిన టెక్నాలజీతో ఒక చోటు నుండి మరొక చోటుకి తరలించి ఆ ప్రాంతంలో చెట్లను నాటే ప్రయత్నం చేయాలని సూచించారు.ఇప్పటికైనా అధికారులు దూరదృష్టితో ఆలోచించి భవిష్యత్తులో నాటే చెట్లు రోడ్ల విస్తరణ పనులు చేపట్టే సమయంలో అడ్డంకిగా ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించాలని మెట్టు శ్రీధర్ అభిప్రాయపడ్డారు.

## దోమల నిర్మూలనకు ప్రాధాన్యమివ్వాలి

### జాతీయ ఫైలేరియా,నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో మాదిరి పృథ్వీరాజ్



పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) పటాన్ చెరు డివిజన్ పరిధిలో జాతీయ ఆరోగ్య సంస్థ,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఫైలేరియా,నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరు జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద పలువురికి ఫైలేరియా మాత్రలు అందిచారు.కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందించారు.ప్రతి ఒక్కరు వారి ఇంటి పరిసరాలలో తడి ప్రాంతాలు ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రజలందరూ దోమల నిర్మూలనకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని రోగాల బారిన పడకుండా స్వీయ నియంత్రణ పాటించాలని పృధ్వీరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, ఆశా వర్కర్లు, ఎండిఆర్ ఫౌండేషన్ మధు ,ప్రణీత్ చారి, ఇబ్రాయిల్, వినయ్ గౌడ్, ప్రణయ్, ఖాజా, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు ఉచితంగా మాత్రల పంపిణీ

### బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న థర్మల్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమలో తెలంగాణ ప్రభుత్వ వైద్యశాఖ నిర్వహిస్తున్న జాతీయ ఫైలేరియా,



నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొలన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలో పని చేసే కార్మికులు అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో దోమ కాటు ద్వారా సంక్రమించే ఫైలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.కుటుంబంలో ఒక్కరు దోమ కాటుకు గురైనా వారి ద్వారా ఈ వ్యాధి కుటుంబ సభ్యులకు వ్యాపించకుండా మందులతో దానిని అరికట్టవచ్చని తెలిపారు.పరిశ్రమ కార్మికులే కాకుండా బొల్లారంలో ఉండే ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వైద్య బృందానికి అందుకు సహకరించిన థర్మల్ సిస్టమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ రావు అమ్మ పేరున ఒక్క మొక్క నాటుదాం అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి చేతుల మీదుగా ఒక మొక్కను నాటించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ నిర్మలా రెడ్డి, డాక్టర్ భవాని, డాక్టర్ కార్తిక్, ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ ఆనంద్ రావు, జనరల్ సెక్రటరీ రాయుడు,పి హెచ్ సి సూపర్వైజర్ బారి, షమీ, పరమేష్ ,అంగన్వాడీ కార్యకర్తలు, మెప్మా రిసోర్స్ అధికారులు, ఆశాకార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) మాజీ కేంద్రమంత్రి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, న్యాయశిఖరం కీర్తిశేషులు దివంగత నేత పుంజాల శివశంకర్ 95వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం కూకట్ పల్లి, బాగ్ అమీర్, వర్డ్ ఆఫీస్ దగ్గర, బంగారు మైసమ్మ గుడి పక్కన ఉన్న బీసీ జెండా దిమ్మ దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు. మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో, గుండడి యాదగిరి, ఆకుల వీరస్వామి సమక్షంలో పుంజాల శివశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెయినేని చంద్రకాంతరావు, చింతపంటి భూమయ్య, మునూరు కాపు సంఘం బాగ్ అమీర్ గౌరవ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, తెలంగాణ బీసీ వికాస్ సమితి, రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, మున్నూరు కాపు సంఘం, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి, వివేకానంద నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు దానబోయిన నర్సింగ్ రావు, కూతురు సురేష్, కొల్ల శంకర్, అల్లం మహేష్ కుమార్, అవినాష్, శ్రీకాంత్, రాకేష్, కృష్ణ, కరీం, సులమన్ రాజు, జోరపురి అశోక్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు,

## జగన్నాధపురం లో వాడబలిజ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



వాజేడు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో వాడబలిజ సంఘం గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డార్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య వాజేడు మండల వాడబలిజ సంఘం అధ్యక్షులు గార నాగార్జున రావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జగన్నాధపురం గ్రామ అధ్యక్షులుగా రోడ్డ అశోక్ కార్యదర్శి కుప్ప సురేష్, కోశాధికారి సుగంధపు లీలా ప్రసాద్ సలహాదారులుగా బద్ది శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పానెం మూర్తి అధికార ప్రతినిధిగా బొల్లె కామేష్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రోడ్డ డ్యాని లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య రాష్ట్ర యువ నాయకులు కొప్పుల రఘుపతి, ములుగు జిల్లా ముఖ్య సలహాదారు బద్ది ఆదినారాయణ,మండల అధ్యక్షులు గార నాగార్జున్, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, వాజేడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుల్లి ఆదినారాయణ, పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు తునూరి సంటి మండల ముఖ్య సలహాదారు గారపు కోటేశ్వరరావు యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చంద్రయనగుట్ట కారుణ్యభారతి ఆశ్రమం పిల్లలకు, గవర్నమెంట్ గురుకుల పాఠశాల మహేశ్వరం ఎక్స్ రోడ్, ఎస్ టి హాస్టల్, బీసీ హాస్టల్ మహేశ్వరం, భారత్ స్వామి ట్రస్ట్ దక్షిణ జిల్లా పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో అల్లే సత్తయ్య యోగ గురు ధ్యానము ప్రాణనామాలు ఆసనాలు ఆహార నియమాల పట్ల శిక్షణ ఇచ్చారు. ఉచితంగా యోగ నేర్పించాలంటే సంప్రదించవలసిన నెంబరు 9490 95238 యోగ చేయండి ఆరోగ్యంగా జీవించండి ఒక గంట యోగ వందేళ్ల జీవితం ఒక గంట యోగ వందల రోగాల నివారణ యోగ తోటే సాధ్యం సంపూర్ణ ఆరోగ్యం మన ఆరోగ్యం మనపై ఆధారపడి ఉంది అని అన్నారు.

## కైకలూరులో అన్న క్యాంటీన్ సిద్ధం

**ఏలూరు** పేదలకు పట్టెడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయం అని కైకలూరు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ మరియు తెలుగుదేశం నాయకులు పూల రాజి, వీరాబత్తిన సుధ, అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తారీకు నుండి పున ప్రారంభించనున్న అన్న క్యాంటీన్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నట్లుగా ఈ క్రమంలోని కైకలూరు అన్న క్యాంటీన్ కూడా అన్ని హంగులతో సిద్ధం చేసినట్లు తెలియజేశారు. కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ సూచన మేరకు గత 53 రోజులుగా అన్న క్యాంటీన్ దాతలు సహకారంతో కొనసాగించినట్లు తెలియజేశారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కదాతకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కైకలూరు ఎన్డీఏ కూటమి నాయకులు తెలియజేశారు.

## కోదమ రహదారికో మోక్షం లేదా ?

**పార్వతీపురం మన్యం** సాలూరు మండలం కోదమ నుంచి మైదాన ప్రాంతానికి రావాలంటే కష్టాలు తప్పవు మూడేళ్ల క్రితం రహదారి నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర శంకుస్థాపనకు మాత్రమే నోచుకున్న రహదారి .

5.4 కిలోమీటర్లు మేరా నిర్మాణానికి రూ.11.32 కోట్లు మంజూరయ్యాయి, 2021లో పనులు ప్రారంభించి 2.5 కిలోమీటర్లు చేశారు. కొండలను తొలిచి రోడ్డు వేయాల్సి ఉండగా రాళ్ల కప్పులను వదిలేశారు వాటి నుంచి నడక మార్గం దుర్భరంగా ఉంది. రాళ్ల మధ్య ఉన్న మట్టి వర్షానికి తడిసి జారిపోతుంది. వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతూ నడవాల్సి వచ్చింది పంచాయతీరాజ్ ప్రాజెక్టు ఏఐ శంకర్రావు మాట్లాఉతూ గుత్తేదారులు జాప్యంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పారు.

## రాజేంద్రనగర్‌లో భారీగా అక్రమ కట్టడాల కూల్చివేత

**రంగారెడ్డి** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ లో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని పూర్తిస్థాయిలో భారీ భద్రత బలగాల నడుమ కుల్చివేత కొలిచివేతలు చేపట్టడంతో బహదూర్పుర ఎమ్మెల్యేని మోబిన్ ను అరెస్టు చేయడంతో పూర్తి బలగాలని రంగంలోకి దింపి స్థానిక ప్రాంతాన్ని మొత్తం రాజేంద్రనగర్ డిసిపి ఆధ్వర్యంలో ఆధీనంలోకి తీసుకున్నారు. కాలనీలో ఎవరిని కూడా బయటికి లోనికి రానియకుండా కట్టుదిట్టమైన భద్రతా బలగాలతో పాటు జిహెచ్ఎంసి సిబ్బంది మరియు హెచ్ఎండిఏ ( హైడ్రా ) సిబ్బంది భారీ ఎత్తున మోహరించడం జరిగింది. మీడియా, స్థానిక ప్రజా ప్రతినిధులను సైతం లోనికి అనుమతించకుండా అడ్డుకున్నారు.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్.

**ఏలూరు** ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో ఏలూరు సత్రంపాడు , శాంతినగర్ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఒకటవ పట్టణ సీఐ రాజశేఖర్ , త్రీ టౌన్ ఎస్ఐ వారి సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రతి వాహనాన్ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వారికే కాకుండా వారి కుటుంబానికి కూడా తీరని నష్టం జరుగుతుందని కాబట్టి మద్యం సేవించి వాహనాలను నడపవద్దని వాహనదారులకు తెలియజేశారు.

## తాండూరు బంద్

**వికారాబాద్** బంగ్లాదేశ్లో హిందూవుల పై జరుగుతున్న దాడి కి నిరసనగా తాండూర్ లో బంద్ జరిగింది. వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ కొనసాగింది.

## అందరికీ అందుబాటులో ఉచిత మాత్రలు

## రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం (ప్రశ్నన్యూస్) జాతీయ ఫైలేరియా,నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామచంద్రాపురంలో స్థానిక మెడికల్ డిపార్ట్మెంట్ డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మాత్రల పంపిణి కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొన్నారు ఈసందర్భంగా స్థానికులకు మాత్రలను పంపిణీ చేశారు రెండు సంవత్సరాలకు పైబడిన వారు మాత్రలను ఎలా వేసుకోవాలి అనే విషయంపై అవగాహనకు కరపత్రాలు ఆవిష్కరించారు.అధికారులు ఏర్పాటు చేసిన హైట్ చార్ట్ లో ప్రజలు వారు ఉన్న హైట్ ప్రకారం ఎన్ని మాత్రలు వేసుకోవాలనే సమాచారాన్ని పొందుపరిచారు.వ్యాధి బారిన పడకుండా ప్రజలందరూ మాత్రలు వేసుకోవాలని కోరారు.ఈనెల 25వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో మాత్రలను వైద్య సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సబ్ సెంటర్లలో, బస్తి దవాఖానాల్లో మాత్రలు అందుబాటులో ఉంటాయని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంతమాలజి ఏఈ శంకర్, కిరణ్ గౌడ్, చిగురు శ్రీను, హబీబ్, అక్బర్,రాంజీ, రఫీ, మల్లేష్,కిట్టు, సీఎం మల్లేష్ ,బైకన్ నవీన్ యాదవ్, ఖాజా ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మిస్టరీగా బీటెక్ స్టూడెంట్ సూసైడ్

**ఒంగోలు :** ఒంగోలులో బీటెక్ విద్యార్థిని అనుమానాస్పదమృతి మిస్టరీగా మారింది? తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఆమె స్వగ్రామం ఒంగోలులో శవమై తేలడంతో ఈ ఉదంతం కలకలం రేపింది. ఆమెను అపస్మారక స్థితిలో ఉండగా ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించిన ఐదుగురు యువకులు పరారయ్యారు. నోటి వెంట నురగలు కక్కుతూ చనిపోయిన స్థితిలో ఉన్న ఆ విద్యార్థిని అప్పటికే ఆరు నెలల గర్భవతి ఉందని డాక్టర్లు గుర్తించడంతో ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు ఆసుపత్రి దగ్గర కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తిరుపతి హాస్టల్లో ఉండాల్సిన తమ బిడ్డ ఒంగోలు రిమ్స్లో శవమై ఎలా తేలిందని ప్రశ్నిస్తున్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో బీటెక్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని చప్పిడి ప్రియ హఠాత్తుగా ఒంగోలు రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో శవమై తేలింది. మృతి చెందిన ప్రియ ఆరు నెలల గర్భవతిగా ఉన్నట్టు డాక్టర్లు గుర్తించారు. ఆగస్ట్ 9వ తేదీ సాయంత్రం ఓ ఐదుగురు యువకులు అపస్మారకస్థితిలో ఉన్న ప్రియను తీసుకొచ్చి ఆసుపత్రిలో జాయిన్ చేసి వెళ్ళిపోయారు. దీంతో ప్రియ మృతి మిస్టరీగా మారింది. ఆరునెలల గర్భవతిగా ఉన్న ప్రియకు అబార్షన్ కోసం మందులు ఇస్తే అవి వికటించి చనిపోయిందా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రియ నోటి వెంట నురుగు రావడంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతుంది. అసలు తిరుపతి కాలేజీలో హాస్టల్లో ఉండాల్సిన ప్రియ ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో శవమై ఎలా తేలిందన్న సందిగ్ధంలో ఉన్న బంధువులు, తల్లిదండ్రులు తమ బిడ్డకు న్యాయం చేయాలని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన చప్పిడి ప్రియ చీమకుర్తిలోని ఉద్దా పాఠశాలలో టెన్త్ , ఇంటర్ చదివింది. చదువుల్లో రాణిస్తూ మంచి మార్కులతో పాస్ అయిన చప్పిడి ప్రియకు తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీలో సీటు రావడంతో అక్కడ బీటెక్ ఫస్టియర్ చదువుతోంది. రెండు రోజుల క్రితం తనకు కడుపులో నొప్పిగా ఉందని చెప్పిందని ఆమె తల్లి చెబుతోంది. అంతే తప్పా మరో విషయం తమకు చెప్పలేదని, ఇంతలో హఠాత్తుగా ఎవరో ఫోన్ చేసి ప్రియ ఆరోగ్యం బాగులేదని, తిరుపతి నుంచి రైల్లో వస్తూ పడిపోతే ఒంగోలు ఆసుపత్రిలో చేర్పామని, అక్కడకు వెళ్ళి విచారించాలని ఫోన్ చేశారని ఆమె తండ్రి రాజు చెబుతున్నారు. తీరా రిమ్స్ ఆసుపత్రికి వచ్చి చూస్తే ప్రియ నోటి వెంట నురుగుతో చనిపోయి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ హాస్టల్లో ఉండాల్సిన ప్రియ ఒంగోలుకి ఎందుకు వచ్చిందో, ఒంగోలు రిమ్స్లో శవమై ఎలా తేలిందో అర్థం కావడం లేదని ఆమె బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరో ఐదుగురు యువకులు వచ్చి ఆమెను ఆసుపత్రిలో చేర్పినట్టు వైద్య సిబ్బంది చెబుతున్నారు. అంతకు మించి సమాధానాల కోసం పోలీసులను అడగండని చెప్పారని బావురుమంటున్నారు. అంతేకాకుండా ప్రియ ఆరు నెలల గర్భవతిగా ఉందని చెప్పడంతో తమకు ఏం జరిగిందో అర్థం కావడం లేదంటున్నారు.అయితే ప్రియను గర్భవతిని చేసిన యువకుడు ఎవరో ఆమెకు అబార్షన్ చేయించేందుకు మందులు వాడి అవి వికటించడంతో తీసుకొచ్చి రిమ్స్ ఆసుపత్రిలో పడేసి వెళ్ళిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రియకు చెందిన సెల్ఫోన్, డబ్బులు, దుస్తులు మాయం అయ్యాయని, ఆమె నైటీలో ఉండటం చూస్తుంటే ఎవరో ఆమెను ఏదో దారుణానికి పాల్పడినట్టు అనుమానాలు ఉన్నాయంటున్నారు. మిస్టరీగా ఉన్న ప్రియ ఉదంతంపై పోలీసులు విచారణ చేసి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఊరుకునేదీ లేదని చెబుతున్న ప్రభుత్వాలు తమ బిడ్డకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని ప్రియ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. కూలి చేసుకునే బతికే తమ బిడ్డ ఉన్నత చదువులు చదివి పైకొస్తుందనుకుంటే మృతదేహం తిరిగి వచ్చిందని వాపోతున్నారు. చనిపోయిన తమ బిడ్డ ఎలాగూ తిరిగి రాదని, కనీసం తమ బిడ్డకు జరిగిన అన్యాయంపై అయినా ప్రభుత్వం విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# మాధురియే తనను కాపాడిందన్న ఎమ్మెల్సీ

**శ్రీకాకుళం :** రాజకీయంగా తనను మొదటి నుంచి అడ్డుపడుతున్న వాణి తనను ఐదు సార్లు ఓడిపోవడానికి కూడా కారణమయ్యారని ఆరోపించారు. నామినేషన్ వేసిన ప్రతి సారి బ్లాక్ మెయిల్ చేసి తనను చికాకు పరిచేవారని అన్నారు. అలాంటి పరిస్థితిలో వ్యూహాలు వేయడంలో వెనుకబడి ఓటమిపాలయ్యానని చెప్పారు. 2024 ఎన్నికల్లో అయితే తను ఓటమి కోసం భార్య వాణి, మామ రాఘవరావు కలిసి తిరిగారని అన్నారు. టీడీపీ నేతలతో ఇంటింటికీ వెళ్లి టీడీపీకి ఓటు వేయాలని ప్రచారం చేశారని తెలిపారు. చివరకు తన భార్య కూడా ఓటు వేయలేదని చెప్పుకొచ్చారు. ఇలాంటివి చెప్పుకుంటే జనాల్లో పలచన అవుతానని తెలిసినా పరిస్థితి తీవ్ర చెప్పేందుకు తప్పడం లేదన్నారు. ఓటమితో దెబ్బతిన్న తనను మరింతగా దెబ్బ తీసేందుకు టీడీపీ నేతలు ముఖ్యంగా అచ్చెన్నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు దువ్వాడ శ్రీనివాస్. వేరేలా ఇబ్బంది పెడితే రెడ్ బుక్ రాజ్యాంగమని ఆరోపణలు వస్తాయని గ్రహించి ఇలా ఫ్యామిలీ వివాదాలను వాడుకుంటున్నారని అన్నారు. రెండు రోజుల నుంచి ఓ ఎమ్మెల్సీ ఇంటి ముందు హడావుడి జరుగుతుంటే పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. ఓ వైసీపీ లీడర్ ఇలా వీరంగం చేస్తుంటే పోలీసులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. టీడీపీ అండగా లేకుంటే పోలీసులు ఎందుకు వారిని ఎందుకు అక్కడి నుంచిలేసికెళ్లడం లేదని నిలదీశారు. వారిని అక్కడే ఉండాలని అచ్చెన్నాయుడు చెబుతున్నారని పోలీసులు వారి జోలికి వెళ్లొద్దని కూడా ఆదేశాలు ఇచ్చారని అన్నారు. తనకు ఏం జరిగినా అచ్చెన్నాయుడు, ప్రభుత్వం, వాణిదే బాధ్యత అని హెచ్చరించారు దువ్వాడ శ్రీనివాస్. ఇప్పుడు ఆరోపణలు చేస్తున్న మాధురిని పరిచయం చేసిందే వాణి అని చెప్పుకొచ్చారు శ్రీనివాస్. గుర్తింపు ఉన్న పదవి ఇస్తే కచ్చితంగా పార్టీకి ఉపయోగపడుతుందని చెప్పారన్నారు. అయితే రాజకీయంగా ఆమెను తీసుకొచ్చారని అనుకున్నానే తప్ప తనపై ప్రయోగించేందుకు తీసుకొచ్చారని ఎప్పుడూ ఊహించలేదన్నారు. తనతో చాలా మంది కార్యకర్తలు ట్రిప్‌లకు వస్తుంటారని అలానే ఆమె కూడా వచ్చారని దాన్నే హైలైట్ చేయడం సరికాదన్నారు. ఇలాంటివి వస్తే మాపించి అధినాయకత్వం వద్ద కూడా తనను దోషిగా నిలబెట్టారని వాపోయారు దువ్వాడ. ఇంటెలిజెన్స్ అధికారులు కూడా మాధురికి ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చారని తెలిపారు. ఇలా ప్రతి చోట చేసిన దుష్ప్రచారంతో ఆమె పరువు పోయిందని వాళ్ల ఇంట్లో కూడా విభేదాలు వచ్చాయని అన్నారు. వాణి చేసిన పనికి మాధురి జీవితం రోడ్డున పడిందని తెలిపారు. మహిళను వాడుకొని తనను రాజకీయంగా దెబ్బ తీసేందుకు వాణి ప్రయత్నించిందన్నారు దువ్వాడ శ్రీనివాస్. జీవితం నాశనమైపోతుందన్న పరిస్థితుల్లో మాధురి సూసైడ్ చేసుకునేందుకు యత్నించిందన్నారు. ఓ హోటల్లో హ్యాంగ్ చేసుకుందని తాను కాపాడి ధైర్యం చెప్పానని తెలిపారు. అప్పటికే తను కూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నట్టు వివరించారు. కారులో పడుకోవడం, భోజనానికి కూడా ఇబ్బంది పడుతున్న టైంలో మాధురికి దగ్గరయ్యానని పేర్కొన్నారు. తనకు నేను ఉన్నానని ధైర్యం చెప్పానని ప్రాణాలు తీసుకోవాల్సిన పని లేదని భరోసా ఇచ్చినట్టు వివరించారు. రెండేళ్ల నుంచి ఇద్దరం కలిసి తిరగడం ప్రారంభించామన్నారు దువ్వాడ. కలిసి ఉంటున్నామని అయితే పెళ్లి చేసుకోలేదని దీన్ని న్యాయ పరిభాషలో అడల్టరీ అంటారని అన్నారు. ఇంట్లో భోజనం సౌకర్యం లేనప్పుడు ఇన్ని రోజులు ఎలా బతికాను. ఎలా ఉన్నావు అని అడిగేవాళ్లు లేకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. వాణి ఒక్కసారైనా అడిగారా... కుమార్తెలు అయినా అడిగారా అని ప్రశ్నించారు. రెండేళ్ల మాధురితో అన్నీ అయి తనకు అండగా నిలబడి ఉందన్నారు. పెళ్లిపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని అది దైవ నిర్ణయమని అన్నారు. తనను బ్లాక్ మెయిల్ చేయడానికి తన వద్ద ఈ ఇల్లు తప్ప ఏమీ లేదన్నారు దువ్వాడ. ఈ ఇల్లు కూడా వాళ్లకు రాసిస్తే తనను నడిరోడ్డుపై నిలబెట్టరని గ్యారంటీ ఏంటి ప్రశ్నించారు. వాణీది తనది లవ్ మ్యారేజ్ కాదన్నారు. తన తల్లి, వాణి తల్లి అక్కచెల్లెళ్లు అని దగ్గర సంబంధం కారణంగా పెళ్లి చేశారని చెప్పారు. మొదటి బిడ్డ పుట్టిన తర్వాత కూడా నన్ను వదిలి వచ్చేయామని వాణి నాన్న అన్న మాట నిజమేనని అన్నారు. అధికారంలో లేని ఈ టైంలో తనను అనేక సమస్యలు చుట్టుముట్టబోతున్నాయని ఇలాంటి టైంలో తనతో ఉండాలని కచ్చితంగా గుండె ధైర్యం ఉండాలన్నారు దువ్వాడ. ఇప్పుడు మాధురి తనతో ఉంటే ఆమెను కూడా సమస్యలు వెంటాడుతాయన్నారు. అధికార పార్టీ అండదండలతోనే ఇలాంటివి చేస్తున్నారని అన్నారు. చాలా మంది పురుషులు తప్పులు చేసినా భార్యలు కాపాడుకుంటున్నారు. అలాంటి వారి మగవాళ్ల జీవితాలు వర్ధిల్లుతున్నాయని అన్నారు. భారతీయ స్త్రీలు వాణీలా ప్రశ్నించడం మొదలు పెడితే వివాహ వ్యవస్థ కుప్పకూలులుతుంది చెప్పుకొచ్చారు. ఇంత జరిగిన తర్వాత, ఇన్ని రకాలుగా అవమానించిన తర్వాత కలిసి ఉండలేమని అన్నారు. తన భార్యకు విడాకులు ఇచ్చి మాధురితో కలిసి ఉంటానన్నారు.

# హైదరాబాద్‌లో జోయిటాస్

**హైదరాబాద్ :** పంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కెపాబిలిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్? బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందని రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ సీఎం బృందానికి తెలిపారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందని.. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. జొయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. జొయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# శ్రీనుతోనే నా జీవితం

**శ్రీకాకుళం :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సతీమణి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని క్యారెక్టర్ లేని మహిళగా ప్రచారం చేస్తున్నారని .. వారి కుటుంబ వ్యవహారం .. వారితోనే తేల్చుకోవాలని తనను లాగవద్దని దివ్వల మాధురీ అనే మహిళ ప్రెస్ మీట్ పెట్టారు. దువ్వాడ శ్రీనివాస్ .. వేరే మహిళతో సహజీవనం చేస్తూ ఇంటికి రావడం లేదని ఆయన కుమార్తెలు గురువారం రాత్రి దివ్వల మాధురి ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో దివ్వల మాధురి తన భర్తను ట్రాప్ చేసిందని దువ్వాడ వాణి ఆరోపించారు. ఈ ఆరోపణలపై దివ్వల మాధురి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చారు.

దువ్వాడ వాణి తన భర్తను వద్దనుకున్నారని.. తనకు అసెంబ్లీ టిక్కెట్ చాలనుకున్నారని ఆరోపించారు. తాను ఆత్మహత్య చేసుకోవాలనుకున్న ఓ దశలో దువ్వాడ శ్రీనివాస్ తనకు అండగా ఉన్నారని .. ఆయన ఓ ఫ్రెండ్, ఫీలాసపర్ ఇంకా అన్నీ అని ఆమె చెప్పుకొచ్చారు. ఆయన చాలా నిజాయితీ పరుడని చెప్పుకొచ్చారు. ఆయనను ట్రాప్ చేయడానికి ఆయన వద్ద ఆస్తులేమీ లేవన్నారు. ఆయనకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబానికి రాసిచ్చారని ఇంకా ఎం ఆశించి ట్రాప్ చేస్తామని దివ్వల మాధురి ప్రశ్నించారు. దువ్వాడ శ్రీనివాస్ ఎలక్షన్ కోసం తానే పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టానని తెలిపారు.ఆ విషయం వైసీపీ క్యాడర్ మొత్తానికి తెలుసన్నారు. ఎవరితో అయినా కలిసి ఉండే హక్కు తనకు ఉందన్నారు. తమది ఇల్లీగల్ ఎఫైర్ కాదని స్పష్టం చేశారు. దువ్వాడ వాణి కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే ఆమె తన భర్తతో కూర్చుని పరిష్కరించుకోవాలని.. మధ్యలో తనపై ఆరోపణలు చేయకూడదని అన్నారు. తనపై ఆరోపణలు చేసింది కాబట్టే మీడియా ముందుకు వచ్చానన్నారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని..తనను క్యారెక్టర్ లేనిదానిగా చేస్తే.. తన భవిష్యత్ కు ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. టెక్కలిలో దువ్వాడ శ్రీవాణి ఎలాంటిదో అందరికీ తెలుసన్నారు. ఎలాగూ తనపై తప్పుడు ప్రచారం చేశారని..ఇకపై తాను దువ్వాడ శ్రీనివాస్ తో ఉండిపోతానని ప్రకటించారు. తనకు కూడ విడాకులు కాలేదని దివ్వల మాధురి చెప్పుకొచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం ఇలా రోడ్డున పడటం టెక్కలిలో సంచలనం గామారింది. దివ్వల మాధురీ డాన్సులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆమె వైసీపీ నేతగా కూడా ఉన్నారు. సోషల్ మీడియాలో దువ్వాడ శ్రీనివాస్ తో కలిసి ప్రచారం చేసిన ఫోటోలు ఉన్నాయి.అలాగే వారిద్దరూ విహారయాత్రలకు వెళ్లిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి.ఇప్పుడు దివ్వల మాధురీ మీడియా ముందుకు రావడంతో.. దువ్వాడ శ్రినివాస్..ఈ వ్యవహారంపై స్పందించి ప్రజలకు వివరణ ఇవ్వాల్సి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# విలీన చర్చలు మాటే లేదు

**హైదరాబాద్ :** టీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని.. తనతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమేనని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని ఆ పార్టీతో పొత్తు లేదా విలీనం చర్చలు జరుగుతున్నాయని జరుగుతున్న ప్రచారం అంతా ఫేక్ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధమని .. సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా అని ప్రశ్నించారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదు.. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని.. కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదని.. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని.. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. అయితే తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదని.. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని బీఆర్ఎస్‌కు సలహాలిచ్చారు. కాంగ్రెస్ లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. వక్ఫ్ బోర్డు వివాదంపైనా స్పందించారు. అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలన్నారు. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయమని.. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

# మహిళపై లాఠీ చేసుకున్న పోలీసులు

**కరీంనగర్ :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఓ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. ఓ మహిళను గౌరవించకుండా దురుసుగా ప్రవర్తించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకొనే ఖాకీలు ఇలా ప్రవర్తించడమేంటని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఓ మహిళ పట్ల ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వ్యవహరించిన తీరు పలు విమర్శలకు దారితీస్తుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మహిళ అక్కడే ఉన్న ఓ వ్యక్తితో గొడవపడుతోంది. ఆ సమయంలో అక్కడ వారితో మాట్లాడుతున్న ఏఎస్ఐ అనుసరించిన తీరు ఇప్పు?డ వివాదాస్పదంగా మారింది. వ్యక్తితో గొడవపడుతున్న మహిళను సముదాయించాల్సింది పోయి ఆమెపై లాఠీ ఎత్తారు ఏఎస్ఐ. ఆయనకు మరో కానిస్టేబుల్ వంతపాడారు. ఇద్దరూ ఆమెను చేతులతో పక్కకు నెట్టేసి లాఠీతో అదిలించారు. లాఠీ తీసుకొని ఆమెను కొడుతూ మహిళను అక్కడి నుంచి వెళ్లగొడుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. ఏఎస్ఐ ఆమెను లాఠీతో కొడుతుంటే అప్పుడే వచ్చిన హెడ్ కానిస్టేబుల్ ఆమెను పక్కకు నెట్టేస్తున్నాడు. ఆమె ఏదో చెబుతున్నా వారి పట్టించుకోవడం లేదు. వారితో ఉన్న మహిళా హోంగార్డుతో చెప్పి ఆమెను సముదాయించాల్సింది పోయి వారే రంగంలోకి దిగి మహిళను నెట్టేయడం, కొట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ వీడియోను అక్కడే ఉన్న కొందరు స్థానికులు షూట్ చేసి వాట్సాప్‌లో ఫార్వార్డ్ చేస్తున్నారు. మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలను రక్షించాల్సి రక్షకభటులే ఇలా మారడం ఏంటని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. బహిరంగ ప్రదేశంలోనే పోలీసులు ఇలా ఉంటే స్టేషన్‌లోపల పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్న ఉన్నతాదికారులు చెబుతున్నా క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం అవేమీ పట్టడం లేదని విమర్శిస్తున్నారు. మనుషలంటే లెక్కలేదని స్త్రీలనే గౌరవం లేకుండా ఇలా లాఠీతో కొట్టడం ఏంటని నిలదీస్తున్నారు. అక్కడ ఏం జరిగి ఉన్నప్పటికీ అలా చేయడం తప్పని అంటున్నారు.

# అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతోంది. గతంలో నిర్మించిన అక్రమ కట్టడాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడంపై జీహెచ్ఎంసీ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. భారీ భద్రత బలగల నడుమ రాజేంద్రనగర్ లో శనివారం నాడు స్థలాన్ని కొలిచి, అక్రమ నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేస్తున్నారు.ఎంఐఎం ఎమ్మెల్యే అరెస్ట్, పీఎస్ కు తరలింపు అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిబ్బంది చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతను బహదూర్ పుర ఎమ్మెల్యేని మహ్మద్ ముబీన్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిర్మాణాలను కూల్చివేయవద్దని పోలీసులు, సిబ్బంది వాగ్వాదానికి దిగారు. రాజేంద్రనగర్ డిసిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుండగా, అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ను పోలీసులు అరెస్ట్ చేసి, పీఎస్ కు తరలించారు. బహదూర్ పురలోని శాస్త్రిపురంలో ఖీబీనని-బీట-టజీబీశ్రీజీ ఒజీనవ లో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు జీహెచ్ఎంసీ సిబ్బంది, హెచ్ఎండిఏ ( హైడ్రా ) సిబ్బంది చర్యలు చేపట్టింది. చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ వరకు కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఏ అనుమతులు లేకుండా, ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను సిబ్బంది కూల్చివేస్తున్నారు. ఇందుకోసం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున పోలీసులను అక్కడ మోహరించారు. అనంతరం భారీ భద్రత నడుమ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ హైడ్రా సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు. నగరంలో చెరువులు, చిన్న చిన్న నీటి కొలనులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆదేశించడం తెలిసిందే. దాంతో రంగంలోకి దిగిన జీహెచ్ఎం, హెచ్ఎండీఏ సిబ్బంది అక్రమ కట్టడాలను కూల్చివేస్తూ ముందుకు సాగుతున్నాయి. ఆ సమయంలో కాలనీలో ఎవరిని కూడా బయటికి లోనికి రానియకుండా కట్టుదిట్టమైన భద్రతా బలగాలు అక్కడ మోహరించాయి. స్థానిక ప్రజా ప్రతినిధులను, మీడియాను సైతం ఆ ప్రాంతంలోకి అనుమతించలేదని పోలీసులు, అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 15 నుంచి పవిత్రోత్సవాలు

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో 3 రోజులపాటు పవిత్రోత్సవాలను టీటీడీ నిర్వహించనుంది. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలకు 14న అంకురార్పణం శాస్త్రక్తంగా జరగనుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక జరిగిన దోషాలు, భక్తులు యాత్రికలు తెలియక చేసిన తప్పులు వల్ల ఈ దోషం రాకుండా నివృత్తి కోసం టీటీడీ ఏటా పవిత్రోత్సవాలు నిర్వహిస్తోంది. శ్రీవారి ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలను అర్చకులు నిర్వహించనున్నారు. తిరుమల ఆలయంలో 15-16 శతాబ్దాల వరకు పవిత్రోత్సవాలు జరిగినట్టు ఆధారాలు ఉండగా, 1962 నుంచి టిటిడి పవిత్రోత్సవాలను పునరుద్ధరించింది.ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉత్సవమూర్తులకు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు అర్చకులు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇస్తారు. 15న పవిత్రాల ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్న టిటిడి.. పవిత్రోత్సవాల్లో ఆగస్టు 14న జరగనున్న అంకురార్పణ తో సహస్రదీపాలంకార సేవను రద్దు చేసింది. 15న తిరుప్పావడతోపాటు 15 నుండి 17 వరకు 3 రోజులు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు కూడా రద్దు చేసింది టిటిడి.

# బీఫార్మశీ స్టూడెంట్ ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఫార్మసీ చదువుతున్న యువతకి సోషల్ మీడియా ద్వారా ఓ యువకుడు పరిచయం అయ్యాడు. తర్వాత ప్రేమించమని వెంటపడ్డాడు. తన ప్రేమను నిరాకరించడంతో వేధించడం మొదలుపెట్టాడు. చివరికి వేధింపులు తాళలేక ఆ యువతీ నాలుగు అంతస్తుల బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు చోటు చేసుకుంది.దోమగుడ ప్రాంతానికి చెందిన బీఫార్మసీ స్టూడెంట్ తేజస్విని అదే గ్రామానికి చెందిన శ్రీహరి ఇంస్టాగ్రామ్‌లో ఐదు నెలల క్రితం పరిచయం అయ్యాడు.

అప్పటి నుంచి ఇద్దరు మధ్య ఫ్రెండ్లీ చాటింగ్ కొనసాగుతోంది. గత కొద్ది రోజుల నుంచి శ్రీహరి ఇంస్టాగ్రామ్‌లో ప్రేమిస్తున్నాను అంటూ ఒత్తిడి చేశాడు. ఇది తెలిసిన తల్లిదండ్రులకు పెద్దల దృష్టికి తీసుకెళ్లింది తేజస్విని. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి మందలించారు. అయినా తన తీరు మార్చుకోకుండా శ్రీహరి, తేజస్విని ని మరింత వేధింపులకు గురి చేశాడు.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తేజస్విని రాత్రి తాను ఉంటున్న బిల్డింగ్‌లో నాలుగో అంతస్తు పైకి వెళ్లి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను తల్లిదండ్రులు సూరారంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అయితే, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.
ఈ ఘటనకు సంబంధిచి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ కేసులో నిందితుడు శ్రీహరి జులాయిగా తిరుగుతూ తరచూ అమ్మాయిలను వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు యువతి సూసైడ్‌తో శ్రీహరి సైతం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం శ్రీహరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తేజస్విని ఆత్మహత్యకు కారణమైన శ్రీహరిని కఠినంగా శిక్షించాలని ఆమె తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# వరంగల్‌లో ఘోరం

**వరంగల్,** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి వద్ద శిశువును కుక్కలు పీక్కుతిన్న దారుణ ఘటన చోటుచేసుకుంది. నవజాత శిశువును కుక్కలు పట్టుకొచ్చి ఆస్పత్రి క్యాజువాలిటీ ఎదుట తింటుండడంతో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డులు, రోగుల బంధువులు చెదరగొట్టారు. శిశువును బెడ్ షీట్లు వేసి ఆస్పత్రి అధికారులకు సమాచారం అందించారు సెక్యూరిటీ సిబ్బంది. మృత శిశువు ఆడన, మగన అనేది తెలియలేదు. కుక్కలు సగం వాడిని తినివేయడంతో గుర్తుపట్టడం కష్టంగా ఉంది. అసలు ఈ ఘటన ఎంజీఎం పిల్లల వార్డులో జరిగిందా లేక బయట నుంచి ఈ శిశువును తీసుకువచ్చాయా అనే కోణంలో ఎంజీఎం అధికారులు, పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రి బయటనుండి శిశువును కుక్కలు పట్టుకొచ్చినట్లు చెబుతున్నారు. అయితే ఎంజీఎంలోని పిల్లల వార్డులోకి కుక్కలు వెళ్లి పరిస్థితి లేదని ఆస్పత్రి అధికారుల వాదన. కుక్కలు మృత శిశువును పట్టుకొచ్చాయా... లేక ఎవరైనా శిశువును పదిసివేళ్లరా అనే కోణంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, ఎంజీఎం అధికారులు విచారణ జరుపుతున్నారు. మృత శిశువును ఎంజీఎం మార్చురిలో భద్రపరిచారు.

# బాటగంగమ్మ ఆలయంలో చోరి

**మదనపల్లె** అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని బుగ్గకాలువలో ఉన్న బాటగంగమ్మ ఆలయానికి ఓ వ్యక్తి వచ్చాడు. సాధారణ భక్తుడిలా అమ్మవారిని దర్శించుకున్నాడు. ఎవరూ లేని సమయం చూసి అమ్మవారి మెడలో ఉన్న బంగారు ఆభరణాన్ని దొంగిలించాడు. పూజారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి భారతీయుడు జెండా ఎగురవెయ్యాలి

**గుంటూరు** ఏపీ ప్రజలకు శుభవార్త..జాతీయ జెండాలపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక ప్రకటన చేశారు. ఆజాదీ కా అమృతమహోత్సవ వేడుకల్లో భాగంగా గుంటూరు లో హర్ గర్ క తిరంగ కార్యక్రమను ప్రారంభించారు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ? ఆగస్ట్ 15న దేశంలో ప్రతి భారతీయుడు జెండా ఎగురవేయాలన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుకు సంఘీభావంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ప్రతి పోస్ట్ ఆఫీసులోను మువ్వన్నెల జెండాలను తక్కువ ధరకు అందుబాటు లో ఉంచామని ప్రకటించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. సోషల్ మీడియాలో సైతం మువ్వన్నెల జెండా పెట్టాలని, ఇళ్లపై కూడా జాతీయ జెండాలు ఎగురవేయలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు.

# తక్షణమే రహదారులపై గోతులు పూడ్చండి

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం నుండి తణుకు రహదారిలో తీవ్ర వర్షాలతో గోతులమయమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లిగూడెం ఓవర్ బ్రిడ్జి నుంచి ప్రత్తిపాడు వరకు వర్షాల కారణంగా అధ్వానంగా మారిన రహదారులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్ అండ్ బి అధికారులతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు. ఇప్పటికే ఈ రోడ్లు టెండర్లు దశకు చేరుకున్న వర్షా బావ పరిస్థితులు నేపథ్యంలో నిర్మాణం జరగలేదని అతి త్వరలోనే ఈ రోడ్డును శాశ్వతంగా ఏర్పాటుచేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గుంతలను పూడ్చాలని అధికారులకు ఆయన ఆదేశించారు. గుంతల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలు పాలవుతున్న నేపథ్యంలో వెనువెంటనే రోడ్లకు మరమ్మత్తులు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఈ క్రమంలో తాడేపల్లిగూడెం నుండి జువ్వలపాలెం ప్రత్తిపాడు అలంపురం వరకు ఆయన రోడ్లను పరిశీలించారు.

# ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు.

**- ఉపాధ్యాయుల సంక్షేమమే యుటిఎఫ్ లక్ష్యం - జె.ఎల్లప్ప**



**నందవరం** ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరము పోరాటం చేస్తూ వారి సమస్యల సాధనకు ముందుండి పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ నాయకులు దావీదు ,ఎల్లప్ప దేవపాల్ లు తెలిపారు. శనివారం నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామ సర్కిల్ నందు యూటీఎఫ్ నాయకులు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 ఆగస్టు10న ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం నేటికి 50సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ముగతి సర్కిల్ నందు సీనియర్ నాయకులు దేవసహాయం, అబ్దుల్ రహేమాన్, ఆంజనేయులు ఆవిష్కరించారు.మండల అధ్యక్ష ఉ ప్రధానకార్యదర్శులు వెంకట్రాముడు, నీలి నాగరాజు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప,జిల్లా కార్యదర్శి దేవపాల్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ప్రాంతీయవాదం,క్యాడర్ల వారిగా,మేనేజ్మెంట్ ల వారిగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకరావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్త సంఘంగా యుటిఎఫ్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు .ఆనాటి నుండి ఈరోజు వరకు ఉపాధ్యాయ సమస్యల పైన,విద్యారంగ సమస్యలపైన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు,బదిలీలో కౌన్సిలింగ్ విధానం,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు,ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం,నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘం అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, జీవో 117ను రద్దు , సిపిఎస్, జిపిఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారి నాగరాజు, శ్రీనివాసులు నరసింహులు,వీరభద్రయ్య, ఉసేనీ,నాగరాజు, పరమేష్ ,దుబ్బన్న,భాగ్యరాజు, గుమ్మల బాబు కె.రాజు,ఇస్సాక్.యం.రాజు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సమావేశాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే కావ్య..

**నెల్లూరు** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో మొదటి సర్వసభ్య సమావేశం ఆసక్తికరంగా సాగింది. జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి పొంగూరి నారాయణ సమావేశాల్లో పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి లేవలెత్తిన సోమశిల ఆయకట్టు స్థిరీకరణ డెల్టా నాన్ డెల్టా హార్టికల్చర్ లో కొబ్బరి సాగు దగదర్తి బోగోలు రైతుల విత్తన కొరత పలు అంశాలు పై మంత్రులు వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యేగా మొదటిసారి ఎన్నికైనప్పటికీ కావ్య కృష్ణారెడ్డి లేవనెత్తినటువంటి అంశాలు పట్ల సభ్యులు హర్షణ వ్యక్తం చేశారు.

# 266 సెల్ ఫోన్లు రికవరి

**అనంతపురం** మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేశాం... అయినప్పటికీ అప్రమత్తంగా ఉండండని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మీడియా సమావేశంలో అన్నారు. జిల్లా ఎస్పీ రూ. 53 లక్షల విలువ చేసే 266 సెల్ ఫోన్లను పోగొట్టుకున్న వారికీ అందజేసారు.

వీటిల్లో మిస్ అయినవి 221 కాగా... చోరీకి గురైనవి 45 మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఈరోజు అందజేసిన వాటితో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 8886... వీటన్నింటి విలువ సుమారు రూ. 15.04 కోట్లు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండని ప్రజలకు సూచించారు

# ఆళ్ళగడ్డలోని అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**అళ్లగడ్డ** ఆళ్ళగడ్డ లోని అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఘనత టీడీపి అదినేత చంద్రబాబు దే నని అన్నారు.అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపుతున్నారన్నారు.సైకో జగన్ రెడ్డి పాలనలో పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటిన్లు రద్దు చేశారని మండిపడ్డారు.పేదవారు ఎవరు ఇబ్బంది పడకూడదనే మన ప్రభుత్వం రాగానే మళ్లీ అన్న క్యాంటీన్ అమల్లోకి తెస్తున్నామన్నారు.ఈ అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే టిఫిన్ , భోజనం ఏర్పాటు చేశామన్నారు.ఈ అన్నా క్యాంటీన్లో ప్రతి పేదవారికి మూడు పూటలా భోజనం అందుతుందని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే ఉన్నామన్నారు.ఆళ్ళగడ్డ కు 2 అన్నా క్యాంటీన్లు తీస్కొస్తా అని నేను గతంలో మాటివ్వడం జరిగింది... ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు , మంత్రి నారాయణ ల సహకారంతో 2వ విడతలో 2 వ అన్నా క్యాంటీన్ ను తీస్కొస్తానని తెలిపారు.మొదటి అన్నా క్యాంటీన్ లో ఇప్పటికే దాదాపు 95% వరకు పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు.ఈ అన్నా క్యాంటీన్ ను ఆగష్టు 15 కు ప్రారంభిస్తాం...ప్రతి పేదవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...శవ రాజకీయాలు చేస్తూ పేదోడి నోటికాడ కూడును లాగేసిన సైకో జగన్కు ప్రజలు బాగానే బుద్ధి చెప్పారన్నారు.ప్రజల



క్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడే ఉంటుందని తెలిపారు.చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆదుకున్నారు.వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచారు.ఈ జగన్ పరామర్శించడానికి వచ్చి పథకాల గురించి మాట్లాడుతున్నాడు తప్ప బాధిత కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయలేదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు మండిపడ్డారు.ఎవరికైనా ఏదైనా జరిగితే చుట్టం చూపుగా రావడం వచ్చి శవ రాజకీయాలు చేయడం తప్ప చేసేదేమీ లేదని భూమా అఖిల ప్రియ అన్నారు.

# వాయులింగేశుని భద్రత గాలిలో

**- పనిచేయని లగేజీ స్కానర్లు**

**- దిష్టిబొమ్మల్లా మెటల్ డిటెక్టర్లు**

**- కనిపించని హ్యాండ్ డిటెక్టర్లు**




**శ్రీకాళహస్తి ఆగస్టు 10 :** శ్రీకాళహస్తీశ్వరా లయానికి రాహు కేతు పూజల ద్వారా రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్నది. ఆదాయం కూడా అభివృద్ధి చెందుతున్నది. వసతుల కల్పనలో మాత్రం అభివృద్ధి కనిపించడం లేదు. అదేవిధంగా భద్రత చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. దాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా అధికారులు హెచ్చరిస్తున్నా భద్రతా వ్యవస్థ డొల్లతనంగా ఉంది. భద్రత కోసం కొనుగోలు చేసిన పరికరాలు అన్నీ మూలన పడ్డాయి. తూర్పు గోపురం, దక్షిణ గోపురాల వద్ద ఏర్పాటు చేసిన లగేజీ స్కానర్లు అప్పుడప్పుడు మాత్రమే పని చేస్తాయి. మెటల్ డిటెక్టర్లు ఏవీ పనిచేయడం లేదు. చేతి డిటెక్టర్లు కూడా కనిపించడం లేదు. లగేజ్ బ్యాగులు ఆలయంలోకి వెళ్లాలంటే స్కానింగ్ చేసిన తర్వాత తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే స్కానర్లు పనిచేయవు. ఎస్పీఎఫ్, హోంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని భద్రత కోసం వినియోగిస్తున్నారు. సెల్ ఫోన్లు, కెమెరాలు, లగేజిలు లోపలకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఇది సక్రమంగా అమలు కావడం లేదు. ఏడాదికి సుమారు 150 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా భద్రత విషయంలో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదు. సిబ్బంది సంఖ్యను పెంచడంతో పాటు అవసరమైన యంత్రాలను వినియోగించాల్సి ఉంటుంది. భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులు నివేదికలిచ్చారు. అయితే నివేదికలు అమలు కావడం లేదు. కరోనా సమయంలో శివలింగం, నంది విగ్రహాలను భక్తులు ఆలయంలోకి తీసుకెళ్లి ప్రతిష్ట చేశారు. ఆ తర్వాత వెలుగులోకి వచ్చింది.ఈ ఏడాది జరిగిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు ఒక బాలుడు అర్ధరాత్రి తర్వాత ఆలయంలో నుంచి బయటకు రావడం కలకలం రేపింది. ఇంత జరిగినా విచారణ లేదు. ఎవరిపైనా చర్యలు లేవు. ఇటువంటి భద్రతా లోపాలు చాలానే ఉన్నాయి అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదు. ఏదైనా సంఘటన జరిగిన తర్వాత స్పందించడం, కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మర్చిపోవడం మామూలుగా మారిపోయింది. అధికారులు ఇప్పటికైనా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు...

# ముక్కంటి సేవలో ఎపి కమిషనర్ జయలక్ష్మి



**శ్రీకాళహస్తి ఆగస్టు 10** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జయలక్ష్మి ఐ.ఏ.ఎస్ వారు వారి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.వి.ఎస్.ఎన్ మూర్తి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి రుద్రాభిషేకం లో పాల్గొన్నారు. రాహుకాల సమయంలో ప్రత్యేక రాహు-కేతు పూజను చేయించుకొని అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకున్నారు.శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జయలక్ష్మి ఐ.ఏ.ఎస్ వారిని వారి కుటుంబ సభ్యులను దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి శేషవస్తంతో సత్కరించి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేద్దాం

**- పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్**



**ములుగు** హర్ ఘర్ తిరంగా కాంపెయిన్ పురస్కరించుకొని ములుగు సబ్ డివిజన్ పరిధి లోని అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాను విక్రయించునున్నట్టు ములుగు పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ దయానంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ జెండా కేవలం 25 రూ మాత్రమే అని ములుగు సబ్ డివిజన్ లోని ప్రతి పోస్టల్ కార్యాలయంలో జాతీయ జెండాలు అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.ఆన్లైన్ లో కూడా మా సేవలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. అందరూ సమీపంలోని పోస్టల్ కార్యాలయంలో జాతీయ జెండను తీసుకోవాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరేసి దేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకుందాం అన్నారు.

## ఓబిసి మోర్చా మండల కార్యదర్శిగా

# వడ్లూరి రాజేందర్



**రామడుగు** రామడుగు మండల కేంద్రానికి చెందిన వడ్లూరి రాజేందర్ ని బిజెపి ఓబీసీ మోర్చా రామడుగు మండల కార్యదర్శిగా నియమించి ఓబీసీ మోర్చ అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కర్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. అనంతరం వడ్లూరి రాజేందర్ చారి మాట్లాడుతూ నా నియమానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ రామడుగు మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కర్ణాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు బొమ్మ కంటి భాస్కరాచారి సీనియర్ నాయకుడు అంజిబాబు వీరందరికీ వడ్లూరి రాజేందర్ చారీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతిపై స్పందించిన అధికారులు

**- గురుకులంలో పాత భవనాలు కూల్చివేత**

**- ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు మృతి,**

**- మరో నలుగురు విద్యార్థుల అస్వస్థత.**

**- పాము కాటుతోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అనుమానం**

**- భయాందోళనతో పిల్లలను స్వగ్రామాలకు వెళ్లిపోయిన పేరెంట్స్...ఖాళీ అయిన హాస్టల్**

**జగిత్యాల** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 15 రోజుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు కావడంపై అధికారులు స్పందించారు. గురుకులం ఆవరణలోని పాత భవనాలు చెత్తాచెదారాన్ని తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. గురుకుల పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం, పాత భవనాలు, అస్తవ్యస్తంగా మారిన పరిసరాలతో పాము కాటుతోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. నిన్న ఒక విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో భయాందోళనకు గురైన పేరెంట్స్ తమ పిల్లలను స్వగ్రాములకు తీసుకెళ్లారు. దీంతో హాస్టల్ మొత్తం ఖాళీ అయింది. ప్రస్తుతం పిల్లలు లేని గురుకులంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులు చేపట్టారు అధికారులు. పాత భవనాలను కూల్చివేసుండగా ఓ పాము బుస్సులు కొడుతూ బయటికి రావడంతో చంపేశారు. గురుకులం ఆవరణ మొత్తం క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చుతామని అధికారులు ప్రకటించారు.

# రెజిమెంటల్ బజర్‌లో బిల్డింగ్ మీద నుంచి జారి పడిన భార్య భర్త లు

**సికింద్రాబాద్** రెజిమెంటల్ బజర్ లో బిల్డింగ్ మీద నుంచి భార్య భర్త లు జారి పడ్డారు. నిర్మాణం.లో ఉన్న భవనం లో రెండో అంతస్తు నుంచి గిరి,లచ్చమ్మ పడిపోయారు. ఆసుపత్రి కి తరలిస్తుండగా భర్త గిరి మృతి చెందాడు. కొన ఉపిరితో ఉన్న భార్య లచ్చమ్మ గాంధీకి తరలించారు. గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇన్ స్టా గ్రామ్ పరిచయమైన యువకుడి వేధింపులతో యువతి ఆత్మహత్య

**మేడ్చల్** బీ.ఫార్మసీ చదువుతున్న విద్యార్థి తేజస్విని ఆత్మహత్య చేసుకుంది. గుమ్మడిదల (మం) దోమడుగులో నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఇన్ స్టా గ్రామ్ లో పరిచమయిన యువకుడి వేధించపులతో ఆత్మహత్య చేసుకుందని సమాచారం . యువతి మృతికి కారణమైన శ్రీహరి భయంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. శ్రీహరిని చికిత్స కోసం సురారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. ఇన్ స్టాలో పరిచయమై ప్రేమ పేరుతో వేధించాడు. కొన్ని రోజుల క్రితం రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. బిల్డింగ్ పై నుంచి దూకి తేజస్విని సూసైడ్ చేసుకుంది..

# సైలెన్సర్లు ధ్వంసం

**నల్గొండ** నల్లగొండ జిల్లా కేంద్రంలో బుల్లెట్ బైక్ లకు భారీ శబ్దం వచ్చేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసి ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై పోలీసులు యాక్షన్ తీసుకున్నారు. తోటి వాహనదారులను ఇబ్బంది పెట్టేలా సౌండ్ పొల్యూషన్ కలిగిస్తూన్న బైకిస్ట్ లపై చర్యలకు దిగారు. ఒక్క నల్లగొండ పట్టణంలోనే.. గత 10 రోజుల వ్యవధిలో 72 బైకుల సైలెన్సర్లను గుర్తించి.. బైకులను సీజ్ చేశారు. అనంతరం.. సదరు బైక్ సౌండ్ పొల్యూషన్ కలిగించే సైలెన్సర్ లను.. ఏఎస్పీ రాములు నాయక్, డీఎస్పీ శివరామ్ రెడ్డి సమక్షంలో క్లాక్ టవర్ సెంటర్లో రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు పోలీసులు.

# 15 నుంచి ఫ్రీ బస్సు సర్వీసులు

**విజయవాడ :** ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్తగా 1400 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామని, ప్రయాణీకులకు భద్రత, సుఖప్రయాణం ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ప్రారంభించనున్న నేపథ్యంలో విజయవాడలో ఆర్టీసీ బస్ భవన్‌లో అధికారులు, కార్మిక సంఘాలతో సమీక్ష నిర్వహించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత నిలిచిపోయిన కారుణ్య నియామకాలపై అధికారులతో చర్చించినట్టు చెప్పారు. ఏపీఎస్ ఆర్టీసీ చిన్న గ్రామాల నుంచి పట్టణాల వరకు అన్ని వర్గాల ప్రజలతో అనుసంధానమై ఉందని, సంస్థను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. కార్మికులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పారు.ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో బోర్డర్ చెక్ పోస్ట్‌లను మూసేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని, గతంలో కేంద్రం ఆదేశాలతో బోర్డర్ చెక్ పోస్టులు మూసేశామని, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణాపై నిఘా ఉంచుతామని చెప్పారు. గత ఐదేళ్లలో ఖనిజాలు, రేషన్ బియ్యం, జంతువులు అక్రమంగా రవాణా చేశారని ఇకపై అటువంటివి జరగడానికి వీల్లేదని రవాణా శాఖ సిబ్బందికి స్పష్టం చేశారు.గతంలో జరిగిన అక్రమాలు ఇకపై జరగడానికి వీల్లేదని సూచించారు. తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వంలో ఆరేడు నెలలుగా ఆర్‌సీ కార్డులు కూడా జారీ చేయలేదని, హైసెక్యూరిటీ కార్డుల్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే రోజుల్లో నాణ్యమైన సేవలు అందిస్తామన్నారు.19-24 మధ్య ఆర్టీసీ నిర్వీర్యమైపోయిందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అమరావతి బ్రాండ్ ఏసీ బస్సుల్ని కొనసాగిస్తామని మంత్రి ప్రకటించారు. అమరావతి బ్రాండ్‌తో బస్సుల్ని కొనసాగిస్తామని చెప్పారు. ఆర్టీసీ ప్రాంగణాల్లో శుభ్రతపై చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు.అధికారులపై తాము జులుం ప్రదర్శించమని, కార్మికుల సమస్యలు పట్టించుకోని అధికారుల్ని మార్చినట్టు చెప్పారు. రాష్ట్రంలో ఆర్టీసీ కి 1400 కొత్త బస్సులు కొనుగోలుచేశామని తెలిపారు.విజయవాడ జోన్ 2 కు సంబంధించిన 26 స్టార్ లైనర్, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రయాణీకులు కార్మికులు రెండు కళ్ళు లాంటి వారని, కార్మికులు, ప్రయాణీకుల క్షేమం తమకు ముఖ్యమన్నారు. గత ప్రభుత్వం గత ఐదేళ్లలో ఆర్టీసీకి ఒక్క బస్సు ను కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రయాణీకుల భద్రతకు, సుఖవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చి కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు.సిబ్బంది కూడా ప్రయాణీకుల అధికంగా ప్రయాణించి ఆక్యుపెన్సీ రేషియో పెరిగేలా పనిచేయాలన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తోందని, ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో 65 లక్షల మంది పేదలకు పెన్షన్లను ఒకటవతేదీనే వారి ఇంటివద్దకు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా 16 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో మొదటిదశలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధిని అస్సలు పట్టించుకోలేదన్నారు. తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించదగిన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామన్నారు.

# పీపీపీ మోడల్‌లో టోల్ గేట్స్...

**కర్నూలు :** రాష్ట్ర రహదారులపైన టోల్‌గేట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం ఇక నుంచి పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రజలపై భారాలు పడతాయని చర్చ జరుగుతోంది.అందులో భాగంగానే ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చర్చానీయాంశంగా మారింది. రాష్ట్ర రహదారులను కూడా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌లో చేపట్టాలని నిర్ణయించారు.ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రిత్వ శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఇప్పటి వరకు జాతీయ రహదారులకే పరిమితం అయిన టోల్ టాక్స్, ఇప్పుడు రాష్ట్ర రహదారులకు కూడా వర్తిస్తుందని చర్చ జరుగుతోంది. ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగి, భరించలేని విధంగా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర రాహదారులపై టోల్‌గేట్లు పెట్టి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తే అదనపు భారమే అవుతుంది. దీనివల్ల ప్రజలపై భారాలు పడతాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.రాష్ట్రంలో 8,500 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు, 12,653 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు, 32,725 కిలో మీటర్ల మేర జిల్లా రహదారులు ఉన్నాయి. ఇప్పటికే 8,500 కిలో మీట్లర జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు, వాహన యజమానులకు టోల్ ఛార్జీల భారం పడుతోంది. ఇప్పుడు 12,653 కిలో మీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారులను పీపీపీ పద్దతిలో చేపట్టి టోల్ వసూలు చేస్తే ప్రజలపై భారం అధికమవుతుంది.అయితే 12,653 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులు కూడా పీపీపీ పద్దతిలో చేపట్టి టోల్ వసూలు చేసేందుకు గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2016లోనే నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు రాష్ట్రంలో 31 రోడ్లను పీపీపీ పద్దతిలో చేపట్టాలని కూడా ప్రభుత్వం నిర్ణయించేసింది. కానీ అప్పటికే కరెంటు ఛార్జీలు పెంపు, రాష్ట్రంలో ప్రత్యేక హోదా ఉద్యమంతో అదికాస్తా మధ్యలోనే ఆగిపోయింది.అయితే 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఓటమి చెంది, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అది ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు నాటి నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. గతంలో గుర్తించిన 31 రోడ్లలో 14 రోడ్లను 1,000 కిలో మీటర్ల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పీపీపీ మోడల్‌లో చేపట్టేందుకు కార్యచరణను రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగడం వల్ల కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర రహదారులకు కూడా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం దారుణమని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేకపోతే మిగతా ట్యాక్స్‌లన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర రహదారులపై టోల్ ఛార్జీలు వసూలు చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. రోడ్లను అభివృద్ధి చేయడం, వాటిని సక్రమంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఇప్పటికే వాహనదారులకు లైఫ్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, డీజీల్, పెట్రోల్‌పై సెస్‌లు వేయడంతో భారం పెరుగుతోందని అన్నారు. ఈ ప్రతిపాదన రాష్ట్ర రవాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుందని, రాష్ట్ర ప్రజలపై అదనపు భారం పడకుండా రాష్ట్ర రహదారులపై టోల్ ట్యాక్స్ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు.

# ఏడు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్

**న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా రైల్వే లైన్ల నిర్మాణానికి ఓకే చెప్పింది మొత్తం పాతిక వేల కోట్ల అంచనాలతో ఏపీ, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, బిహార్‌లో కొత్త రైల్వే లైన్‌లు నిర్మించనున్నారు. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే లాన్‌లలో ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు ఒక కొత్త రైల్వే లైన్ నిర్మించనున్నారు. దీని వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలతో కనెక్టవిటీ పెరుగుతుందని అంటున్నారు. అంతే కాకుండా ఒడిశా నుంచి బొగ్గు, ఇనుప ఖనిజ సరఫరా కూడా చాలా సులభతరమవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్త 4,109 కోట్లతో రెండు వేల కిలోమీటర్లకుపైగా ఈ కొత్త లైన్‌ను నిర్మించనున్నారు. దీంతోపాటు కేంద్రం మరో ఏడు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఆమోదించింది.

రూ.24,657 కోట్ల ఖర్చుతో ఏడు రాష్ట్రాల అనుసంధానం మరింత ఈజీ అవుతుంది. 900 కిలోమీటర్లు, 54 స్టేషన్లు,14 జిల్లాలను టచ్ చేస్తూ ఈ లైన్‌లు ఏర్పాటు చేస్తారు. వీటిని ఐదేళ్లలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. గిరిజన ప్రాంతాలను ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా ఈ లైన్‌లు ప్లాన్ చేశామని రైల్వే మంత్రి వైష్ణవ్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల వర్గీకరణపై కూడా కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగం సూచినట్టుగానే ఈ తీర్పును అమలు పరిచేలా చూడాలని భావిస్తోంది. ఎస్సీ, ఎస్టీల్లో వర్గీకరణలో క్రీమీలేయర్‌ను అమలు చేయకూడదని నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొందు బీజేపీ ఎంపీలు ఈ వర్గీకరణపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు నేతలు చెప్పారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామాల్లో రెండు కోట్ల ఇళ్లు, పట్టణాల్లో కోటి ఇళ్లు నిర్మాణానికి ఓకే చెప్పింది. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానిటి మూడు లక్షలు, పట్టణాల్లో మూడు లక్షలు ఇవ్వనుంది. హార్టీ కల్చర్ ను ప్రోత్సహించేందుకు క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ ను తీసుకొస్తోంది. దీని కోసం 1766 కోట్లు ఖర్చుపెట్టనుంది.

# అధికారుల నిర్వాకం

## - ప్రజా ధనం దుర్వినియోగం

**విజయవాడ :** ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ప్రజ ప్రభుత్వాలు ఏర్పాటవుతుంటాయి. అయితే ఆ ప్రభుత్వాలను నడిపించే అధికర వ్యవస్థ మాత్రం మారదు. రిటైర్మెంట్ వరకు ప్రభుత్వ శాఖల్లోనే కొనసాగుతుంటారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల్ని నడిపించే అధికారులు మాత్రం మారుతుంటారు. ఓ అధికారి ఆలోచనల్ని కొనసాగించడానికి మరో అధికారి సుముఖత చూపించక పోవడం వల్ల కోట్లాది రుపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది. తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో జరిగిన మార్కఫ్ ఉదంతమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది.మార్కెటింగ్ శాఖాధిపతిగా ప్రస్తుత సిఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్న సమయంలో మార్కఫ్ పేరుతో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఏర్పాటు చేవారు. వ్యవసాయ మద్దతు ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి వాటిని నామమాత్రపు మార్జిన్లతో విక్రయించే యోచనతో దీనిని ఏర్పాటు చేశారు. 2021లో మొదలైన ఆలోచన 2022నాటికి కార్యరూపం దాల్చింది. 2022 డిసెంబర్‌లో ప్రద్యుమ్నకు బదిలీ కావడంతో మార్కఫ్ అటకెక్కింది.ఆయన తర్వాత బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండే దాని మీద ఆసక్తి చూపించలేదు. అనవసరమైన వ్యవహారంగా భావించారు. అప్పటికే దాని మీద పెట్టిన కోట్లాది రుపాయలు వృధా అయ్యాయి. కోట్లాది రుపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్యాకింగ్ యూనిట్లు, గోడౌన్లు నిరుపయోగంగా మారాయి. లాభసాటి వ్యాపారం కోసం ప్రారంభించిన సంస్థ అధికారుల ఈగో సమస్యలతో అర్థాంతరంగా అటకెక్కింది.మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించని సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా కనీస గిట్టుబాటు ధరలకు మినుములు, కందులు, ధాన్యం, బెల్లం వంటి ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటిని ప్యాక్ చేసి రిటైల్ విక్రయాలు చేపట్టాలనేది ఆలోచనతో దీనిని ఏర్పాటు చేశారు.రైతుల నుంచి మద్దతు ధరకు ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా వారికి మేలు చేయడంతో పాటు వాటిని నిల్వ చేసి ప్రభుత్వమే మార్కెట్లలో విక్రయించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటైంది. కోవిడ్ సమయంలో మార్కెట్లో నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగిపోయిన సమయంలో ప్రభుత్వమే నేరుగా ఆహార ఉత్పత్తులను విక్రయించాలని ప్రణాళికలు రూపొందించారు.ఇందుకోసం గౌడౌన్లు, ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. దాదాపు ఏడెనిమిది నెలలపాటు సాగిన మార్కఫ్ వ్యాపార లావాదేవీల్లో నెలకు రూ.రెండుకోట్ల రుపాయల టర్నోవర్ జరిగేది. రైతు బజార్లు, టీటీడీ, ఐసిడిఎస్ వంటి సంస్థలకు రాగులు, బియ్యం, బెల్లం,శనగపప్పు, కందులు వంటి వాటిని సరఫరా చేశారు. ఇందుకోసం అయా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రతి జిల్లాలో విక్రయాల కోసం స్టాక్ పాయింట్లను, గోడౌన్లను ఏర్పాటు చే?శారు. ఇందుకోసం రూ.10కోట్ల రుపాయల ప్రభుత్వం ఖర్చు చేసింది.మార్కఫ్ వ్యవహారంలో కనీసం రెండున్నరేళ్ల పాటు వ్యాపార లావాదేవీలు జరిగితే వ్యాపారం లాభాల బాట పడుతుందని సంస్థను ఏర్పాటు చేసే సమయంలో అంచనా వేశారు. కానీ ఏనిమిది నెలలు కూడా దానిని నడపలేదు. ఈ క్రమంలో ప్రజల డబ్బు వృధా అవుతుందని అధికారులు ఆలోచించలేదు.విజయ బ్రాండ్ తరహాలో బియ్యం, కందిపప్పు, మినుములు, బెల్లం, రాగులు వంటి ఉత్పత్తుల్ని మార్కెట్ ధరలకంటే తక్కువకే విక్రయించే అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో రిటైల్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు చౌకధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు లభించేవి. ఈ ఆలోచన మంచిదే అయినా ఒకరు ప్రారంభించిన ఆలోచనను మరొకరు కొనసాగించడానికి బ్యూరోక్రసీ ఇష్టపడకపోవడమే అసలు సమస్యగా కనిపిస్తోంది.నాణ్యమైన బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో మార్కఫ్ కార్యక్రమాలు కొనసాగి ఉంటే ప్రజలకు మేలు జరిగి ఉండేది. మార్కఫ్ లావాదేవీలు నడిచిన సమయంలో కందులు కిలో రూ.100కు కొని వాటిని గ్రేడింగ్ చేసి రూ.120కు రైతు బజార్లలో విక్రయించేవారు. టీటీడీకి శనగలు సరఫరా చేసేవారు. ఐసీడీఎస్‌కు రాగులు, రాగిపిండి సరఫరా చేసేవారు.కనీస మద్దతు ధరలకు కొన్న వ్యవసాయ ఉత్పత్తులను నామమాత్రపు మార్జిన్‌కు మార్కెట్లలో విక్రయిస్త ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. దీని ద్వారా కొంతమందికి ఉపాధి లభించేది. 2022లో వ్యవసాయ మంత్రి కన్నబాబుకు స్థాన చలనం కలగడం, మార్కెటింగ్ శాఖ నుంచి ప్రద్యుమ్న మారిపోవడంతో ప్రాధాన్యతలు మారిపోయాయిఏపీ ప్రభుత్వ శాఖల్లో ఇప్పుడు కన్సల్టెన్సీల దందా నడుస్తోంది. ప్రతి శాఖలో కన్సల్టెంట్లు చొరబడటం ఏదో ఒక కొత్త ఆలోచనతో శాఖాధిపతుల్ని ఒప్పించడం అందులో కమిషన్లు కొట్టేయడం పరిపాటిగా మారిందివ్యవసాయ అనుబంధ శాఖలో సేవలు అందించిన ఓ అంతర్జాతీయ కన్సల్టెన్సీకి గత ప్రభుత్వంలో నెలకు రూ.22లక్షల రుపాయలు చెల్లించినట్టు తెలుస్తోంది. సంబంధిత శాఖలో ఉన్న సీనియర్ అధికారులు, జేడీ స్థాయి అధికారులు రిటైర్మెంట్ వయసుకు దగ్గర్లో ఉండటంతో శాఖాధిపతులు ఈ కన్సల్టెంట్ల సేవలకే మొగ్గు చూపుతున్నారు.

ప్రభుత్వ అధికారుల్లో ఆధునికత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం కూడా దీనికి ఓ కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని తిరిగి కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ల రూపంలో కొత్త ఆలోచనలకు వాడుకుంటున్నారు.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేసిన కన్సల్టెన్సీ నెలకు రూ.22లక్షలు బిల్లులు చెల్లించి ఆ శాఖకు ఏమి సేవలు అందించింది అనేది మాత్రం ఎవరికి తెలీదు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ తరహా తంతు పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

# అవయవ దాతలకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**అనంతపురం :** జీవన్మృతుల పార్థివ దేహాలకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అవయవదానంతో పలువురికి జీవదాతలుగా నిలిచిన వారి పార్థివ దేహాలకు గౌరవప్రదమైన వీడ్కోలు తెలపాలని, వారి కుటుంబాలకు రూ.10,000 పారితోషికాన్ని అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరిస్తూ వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారుఅవయవ దాతల భౌతిక కాయాల అంతిమ సంస్కారాన్ని గౌరవ ప్రదంగా నిర్వహించాలని, అలాగే వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు పారితోషికాన్ని అందజేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకుంటానని జులై రెండో తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ అవయవ దాన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టర్ లేదా ఎస్పీ అంత్య క్రియలకు హాజరయ్యేలా ఆదేశాలిస్తామని మంత్రి సత్యకుమార్ సభావేదిక నుండి ప్రకటించారు. మంత్రి చొరవతో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.అవయవదానంతో పలువురికి జీవన దానం చేసిన జీవదాతల భౌతిక కాయాలకు గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక్కొక్కరికీ రు.10 వేల వంతున పారితోషికాన్ని మంజూరు చేసిందని, దీనితో పాటు అవయవ దాతల కుటుంబ సభ్యుల్ని గౌరవిస్తూ వారిని శాలువా, ప్రశంసాపత్రం, పుష్పగుచ్ఛాలతో సత్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించాలని అధికారులకు సూచించారు.బ్రెయిన్ డెడ్ వ్యక్తి భౌతిక శరీరం నుండి అవయవాలను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లేదా సంబంధిత (ప్రైవేటు) ఆస్పత్రి ప్రధానాధికారి ద్వారా సేకరించిన తరువాత సంబంధిత జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందచేయాలని సూచించారు. అవయవ సేకరణ అనంతరం భౌతిక కాయాన్ని తగిన సమయంలో సగౌరవంగా అంతిమ సంస్కారాలను నిర్వహించాల్సి వుంటుందన్నారుఅవయవాల సేకరణ తరువాత దాత భౌతిక దేహానికి రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా కలెక్టర్ హాజరు కావాలని, ముందుగా నిర్ణయించిన అధికారిక కార్యక్రమాలతో హాజరు కాలేకపోతే జిల్లా స్థాయి సీనియర్ అధికారిని పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంతిమ సంస్కార కార్యక్రమానికి హాజరైన అధికారి మరణించిన జీవదాత భౌతిక దేహంపై పుష్పగుచ్ఛాన్ని వుంచి గౌరవించాలన్నారు. మరణించిన దాత కుటుంబ సభ్యులకు గౌరవచిహ్నంగా శాలువా, ప్రశంసాపత్రం, ఒక పుష్పగుచ్ఛాన్ని అందచేసి ప్రభుత్వం తరపున వారిని గౌరవించాలి. ఇందుకోసం దాత ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వ్యయానికి ప్రభుత్వం అనుమతించింది.అంతిమ సంస్కార వ్యయం కింద రు.10వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందచేయాల్సి వుంటుంది. దాతల కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రాన్ని జ్ఞాపికను కూడా అందచేస్తారు. అవయవ సేకరణ అనంతరం ఆస్పత్రి నుండి దాత నివాసం లేదా స్మశాన వాటికకు భౌతిక కాయాన్ని ఉచితంగా తరలించే ఏర్పాట్లు చేయాలి.

జీవదాత భౌతిక దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించటానికి ముందు రాష్ట్రప్రభుత్వం తరపున కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారి, స్థానికి ప్రజా ప్రతినిధుల వంటి వారు గౌరవ వందనంతో అంతిమ వీడ్కోలు పలకాలని సూచించారు. అనంతరం దాతకు సంబంధించిన ఫోటోతో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో జిల్లా కలెక్టర్ ప్రతికా ప్రకటన జారీ చేయాలని క్రిష్ణబాబు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం బృందం

**గుంటూరు :** నూతన మద్యం పాలసీని తీసుకురావాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. 2014 ? 2024 మధ్య ఎక్సైజ్ పాలసీల మధ్య తేడా, ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై రాష్ట్ర కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. 2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా లేకుండా, పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన ఎక్సైజ్ శాఖ పునర్నిర్మాణం, నేరాలు, ఆదాయ నష్టాల పెరుగుదలకు దారి తీశాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల మద్యం పాలసీల అధ్యయనానికి కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలోనే రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీక?త పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరింది. ప్రస్తుతం ఉన్న ఎస్ఈబీని రద్దు చేసి, ఎక్సైజ్ లో కలిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది.మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్‌మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది.సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు చేయాలన్నది ఏపీ సర్కార్ లక్ష్యంగా ఉంది. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేట్టు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుందని కేబినెట్ అంశాలను వివరించిన మంత్రి పార్థసారథి తెలిపారు.రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నామని అంతేకాక, ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు మంత్రి పర్థసారథి వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్, రిహాబీటేషన్ విధానాన్ని అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. రాష్ట్రంలో కూడా సమర్ధవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టనుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బృందాలు పర్యటిస్తున్నాయి.2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటుచేసుకున్నాయని మంత్రి పార్ధసారధి తెలిపారు. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాలుగా లబ్ధి పొందాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించిందని, వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు, జాతీయ స్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్ లో అందుబాటులో లేకుండా చేసిందని, నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించిందని మంత్రి పార్ధసారధి తెలిపారు.ఇప్పటికీ చాలా చోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అన్నది ముఖ్యమంత్రి అభిప్రాయం. దీంతో వీటన్నింటి భాగస్వామ్యంతో కొత్త పాలసీ రాబోతోందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్ధసారధి వివరించారు.

# దసరా నాటికి కొత్త టీచర్లు

**నల్గొండ :** రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్‌సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు.ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్‌సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్‌సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్‌సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోంబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు.డిఎస్‌సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్‌సి పరీక్ష నిర్వహించారు.ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# నందికొట్కూరులో సిద్ధార్థరెడ్డికి చెక్...

**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్ధమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీ ల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. ముమ్ముందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో ఎదురుతిరిగిన హిందువులు

మెజారిటీలైన ముస్లింలు మైనారిటీలపై దాడులు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా హిందువులే లక్ష్యంగా దాడులు చోటు చేసుకుంటున్నాయి. హిందూ ఆలయాలను ధ్వంసం చేయడం, హిందువులపై దాడులు చేయడం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ దాడులను వ్యతిరేకిస్తూ బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు ఏకమై ఎదురుతిరిగి రోడ్లపైకి వచ్చారు.
బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా ఈ దాడులు ఆగడం లేదు. హిందూ ఆలయాలకు నిప్పు పెట్టడంతో పాటు హిందువుల వ్యాపారాలను దోచుకుంటున్నారు. ముఖ్యంగా మహిళల్ని కిడ్నాప్ చేసి అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఓపిక నశించి దాడులు, అకృత్యాలకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు తిరగబడుతున్నారు. పలు ప్రాంతాల్లో కర్రలు, ఆయుధాలు పట్టుకుని.. మతం పేరుతో దాడులు చేసేవారిపై ఎదురుతిరుగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామరక్షక కమిటీలు కూడా ఏర్పడి మూకదాడులను అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే బంగ్లాదేశ్ వ్యాప్తంగా తమపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందువులంతా రాజధాని ఢాకాలో వీధుల్లోకి వచ్చారు. దేవాలయాలు ధ్వంసం చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మైనారిటీలను రక్షించండి అంటూ నినాదాలు చేస్తున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. “ మనం ఎవరు..? బెంగాలీ బెంగాలీ” అంటూ నినదిస్తున్నారు. అంతేకాకుండా ఢాకాలోని ఒక జంక్షన్ వద్ద “హరే కృష్ణ, హరే కృష్ణ” నినాదాలతో శుక్రవారం నిరసనకారులు దేశంలో శాంతి కోసం విజ్ఞప్తి చేశారు. ఇక హిందువులకు సంబంధించిన వీడియోలను మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆగస్ట్ 5 వ తేదీ నుంచి బంగ్లాదేశ్‌లో హిందువులపై, ఆస్తులు, ప్రార్థనా స్థలాలపై దాడులను నిరసిస్తూ ఢాకాలోని షాబాగ్ వీధుల్లోకి హిందువులు వచ్చారని పేర్కొంది. బంగ్లాదేశ్‌లో ఉన్న 17 కోట్ల జనాభాలో 8 శాతం హిందువులు ఉన్నారు. ఇక ఆగస్టు 5 వ తేదీన షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం విడిచి పారిపోవడంతో.. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనల్లో 230 మందికి పైగా మరణించారు. ఈ హింసాకాండలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు, ఇద్దరు హిందూ కౌన్సిలర్లు చనిపోయారు. మరో 45 మంది గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది. నివేదించింది. మరోవైపు.. బంగ్లాదేశ్‌లోని మైనారిటీ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయి. ఖుల్నా డివిజన్‌లో ఉన్న మెహెర్‌పూర్‌లోని ఇస్కాన్ దేవాలయాన్ని కూడా ఆందోళనకారులు ధ్వంసం చేసి తగులబెట్టారు. దేశంలోని 64 జిల్లాల్లో కనీసం 52 జిల్లాలు మత హింసకు గురయ్యాయని బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత మండలి వెల్లడించింది. మైనారిటీలను రక్షించేందుకు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ కృషి చేయాలని బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత మండలి విజ్ఞప్తి చేసింది.

# తెలంగాణ పీసీసీ చీఫ్ పీఠంపై అదే పీఠముడి

ఇచ్చిన తీర్పుతో మాదిగ వర్గాన్ని దగ్గర చేసుకునేందుకు ఆ వర్గం వారికి చీఫ్ పదవి ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నరారు. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు అప్పగించాలని భావిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. కానీ ఆయన కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందినవారే. సీఎం, పీసీసీ చీఫ్ పోస్టులు ఒకే జిల్లాకు ఇవ్వడం కష్టం.

### బీసీ, ఎస్టీల నుంచి నేతల పేర్లను పరిశీలిస్తున్న హైకమాండ్

బీసీ సామాజిక తరగతికి చెందిన నేతలకు పీఠం అప్పగిస్తే ఎలా ఉంటుందని పార్టీ హైకమాండ్ సంప్రదింపులు జరుపుతోంది. ఆ సామాజిక తరగతిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహేష్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఆయనకు మరో పదవి ఎందుకని కొంత మంది ఇప్పటికే ఫిర్యాదులు చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ప్రచార కమిటీ చైర్మెన్‌గా ఉన్న తనకు ఆ పదవి ఇవ్వాలని మధుయాష్కీ కోరుతున్నారు. లోక్ సభ టిక్కెట్ ఇస్తామని రాహుల్ గాంధీ ఆఫర్ ఇచ్చినా వద్దన్నానని పీసీసీ చీఫ్ పదవి కోసమేనని ఆయన అంటున్నారు. కానీ ఆయనపై రేవంత్ అంత సుముఖంగా ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. గిరిజన నేత, ఎంపీ బలరాం నాయక్ పేరును కూడా రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ఆయన కేంద్ర మంత్రిగా పని చేశారు. పార్టీకి అత్యంత లాయలిస్ట్‌గా పేరుంది. అధిష్టానంతో మంచి సంబంధాలు కూడా ఉన్నాయి.

### ఇతర పదవుల ప్రకటన కూడా ఒక్కసారే

టీ పీసీసీ చీఫ్ పదవి ఒక్కటే కాదని వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు ప్రచార కమిటీ చైర్మన్ వంటి పదవులకుక్కూ ఒకే సారి పేర్లు ప్రకటిస్తారని చెబుతున్నారు. ఎందుకటే అధికార పార్టీగా పార్టీ పదవులకూ సైతం ఫుల్ డిమాండ్ ఉంది. తీవ్రమైన పోటీ ఉన్న కారణంగా కొన్ని పదవులకు కొంత మంది పేర్లు ప్రకటిస్తే ఇతర నేతలు అసంతృప్తి గురవుతారు. అలాంటి పరిస్థితి రాకుండా సీనియర్లు అందరికీ ముఖ్యంగా ప్రభుత్వంలో పదవులు సర్దుబాటు చేయలేని వారందరికీ పార్టీ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నుంచి వచ్చిన తర్వాత మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తారని అప్పుడు పేర్లు ఫైనల్ చేస్తారని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి. ఆగస్టు 20 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ టీపీసీ చీఫ్ ను నియమిస్తారని నమ్మకంతో ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు క్రీమీలేయర్ వర్తింపు

జరిగింది చివరకు బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో స్పష్టం చేసిన విధానానికి సంపూర్ణంగా కట్టుబడి ఉండాలని క్యాబినెట్ తీర్మానించింది రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు క్రీమీలేయర్ నిబంధన లేదు. ఆ ప్రకారమే వారి రిజర్వేషన్లు కొనసాగాలని మంత్రివర్గం నిర్ణయించింది' అని వివరించారు. ఈ అంశాన్ని సామాజిక న్యాయం, సాధికారత మంత్రి లేదా ప్రధాని నరేంద్ర మోదీ లేవనెత్తారా అనే ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ బదులిస్తూ. కేబినెట్ ఏకగ్రీవ అభిప్రాయమని చెప్పారు. అంతకు ముందు లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల నుంచి మినహాయింపు కోసం క్రీమీ లేయర్‌ను రూపొందించడంపై సుప్రీంకోర్టు సూచనల గురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ప్రతిపక్షాలను న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కోరారు. ‘ఎస్సీ, ఎస్టీ ఉప-వర్గీకరణలో క్రీమీలేయర్ వర్తింపజేయడం అనేది సుప్రీంకోర్టు సూచనలు చేసింది అది నిర్ణయంలో భాగం కాదు సభ్యుడు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకూడదు' అని ఆయన అన్నారు. ఇదే అంశంపై శుక్రవారం సాయంత్రం తనను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఎంపీల ప్రతినిధుల బృందానికి సుప్రీంకోర్టు సూచనలను అమలు చేయబోమని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. అనంతరం కొద్ది సేపటికే జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ‘సుప్రీంకోర్టు తీర్పుపై మేమంతా ఆందోళన చెందాం. ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యక్తుల నుంచి మాకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి' అని బీజేపీ రాజ్యసభ ఎంపీ సికిందేర్ కుమార్ అన్నారు.

# చంద్రబాబూ జాగ్రత్తగా చదువుకోండి

పదేపదే చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం బాధ్యత ప్రజలదంటూ నైజాన్ని బయటపెట్టారు. ఇచ్చిన హామీలనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చిమోసం కాదా?ప్రమాణస్వీకారం చేసిన తొలి క్షణం నుంచే మీరు ప్లేటు ఫిరాయించారు. ఖజానా ఖాళీ అయిపోయిందంటూ తప్పుడు శ్వేతపత్రాలు జారీచేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. అప్పులకు వడ్డీలు కట్టాలి, అవి కట్టడానికే డబ్బుల్లేవు అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ లేని అప్పులు ఉన్నట్టుగా, వాటికి లేని వడ్డీలు కడుతున్నట్టుగా పదేపదే మాట్లాడి ప్రజలను మాయచేసే ప్రయత్నం చేస్తున్నారు.” అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. అలాగే తల్లికి వందనం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇవ్వలేదన్న వైఎస్ జగన్ రైతు భరోసా కింద ప్రతి రైతుకు రావాల్సిన రూ.20 వేలు రాలేదని ఆరోపించారు, ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు పెండింగ్ పెట్టారని వసతి దీవెన, సున్నావడ్డీ లేనే లేదని విమర్శించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలా నెలా ఇస్తామన్న రూ.1500 జాడే లేదన్న వైఎస్ జగన్ ప్రతి ఇంటికీ ఉద్యోగం లేదా రూ. 3వేల నిరుద్యోగ భృతి ఊసే లేదని అన్నారు. మత్స్యకార భరోసా అడ్రస్ లేదని ఆరోగ్య శ్రీ చెల్లింపులు పెండింగ్ పెట్టారని వైఎస్ జగన్ ఆరోపించారు.“ ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే విధానం ఆగిపోయింది. రేషన్ నిలిచిపోయింది. వాలంటీర్లను మోసం చేశారు, విత్తనాల కోసం రైతులు క్యూలో నిలబడే పరిస్థితి. పంటలకు ఉచిత బీమా ఎగరగొట్టారు. బడుల్లో టోఫెల్ పీరియడ్ రద్దు చేశారు. విద్యా కానుక కిట్లు పంపిణీ అరకొరగానే ఉంది. మధ్యాహ్న భోజనం పథకంలో రోజుకో మెనూ పద్ధతి పోయింది. ఇంగ్లిషు మీడియం గాడి తప్పింది, బడుల్లో, గ్రామాల్లో పరిశుభ్రత పడకేసింది. లా అండర్ ఆర్డర్ పూర్తిగా గాడితప్పింది. రెడ్‌బుక్ రాజ్యమేలుతోంది. రాష్ట్రం మూడు హత్యలు, ఆరు విధ్వంసాలుగా వర్ధిల్లుతోంది. మహిళలకు రక్షణే లేదు. దిశయాప్ అటకెక్కింది. రెండున్నర నెలల్లోనే ప్రజలను ఇంతలా దగాచేస్తారా చంద్రబాబూ?” అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మరోవైపు ఎన్నికలకు ముందు ఏపీ రూ.14 లక్షల కోట్ల మేర అప్పులు పాలైందని విష ప్రచారం చేశారన్న వైఎస్ జగన్.. అపారమైన అనుభవం ఉంది, హామీలను అమలుచేస్తానంటూ హామీలు గుప్పించారని చంద్రబాబును విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ టెన్ అంటూ ఎన్నికల సమయంలో చాలా వాగ్దానాలు చేశారని.. అధికారంలోకి వచ్చాక రూ.10 లక్షల కోట్ల అప్పులంటున్నారని మండిపడ్డారు. జూన్ 2024 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.7,48,612కోట్లు అప్పులు ఉన్నాయన్న వైఎస్ జగన్.. ఇందులో 2019లో నాటికి ఉన్న అప్పులు రూ.4,08,170 కోట్లని చెప్పారు. పూర్తి వివరాలను లింక్ ద్వారా పంపుతున్నానని జాగ్రత్తగా చదువుకోవాలని సూచించారు. ఇకనైనా అబద్ధపు లెక్కలతో మోసం చేయడం మానీ సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

# సుంకిశాల ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్

చేసిన కాంట్రాక్టర్ సంస్థను బ్లాక్ లిస్ట్ చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు ఆపుతున్నారో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. సుంకిశాల అంశంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందో చెప్పాలని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీపై ప్రశ్నల వర్షం కురిపించారు కేటీఆర్. ‘సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత వల్లనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఈ విషయం ముందే తెలిస్తే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ప్రస్తావించలేదు. ప్రభుత్వం తప్పు లేకుంటే ఈ విషయాన్ని ఎందుకు రహస్యంగా ఉంచారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేయగానే, సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. కానీ సుంకిశాల ప్రమాదంపై ఎందుకు ప్రస్తావించలేదు. అధికారులు చెప్పిన వినకుండా గేట్లు అమర్చడంతో ఇది జరిగింది. సుంకిశాల ప్రమాదం తమ తప్పిదమని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని' కేటీఆర్ శుక్రవారం తెలంగాణ భవన్ లో ప్రశ్నించడం తెలిసిందే.

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలోని అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించారు. పాత రేషన్ కార్డుల స్థానంలో కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డులు స్వైపింగ్ కార్డుల తరహాలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక కొత్తగా మంజూలు చేసే రేషన్ కార్డులకు సంబంధించిన విధివిధానాలపై కూడా చర్చించగా తదుపరి సమావేశంలో అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. అయితే కొత్తగా పంపిణీ చేసే తెల్లరేషన్ కార్డులు పొందేందుకు కొన్ని నింబంధనలు కూడా పెట్టాలని సబ్ కమిటీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. లబ్ధిదారులకు భూమి విషయంతో పాటు ఆదాయం విషయంలో నిబంధనలు పెట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి వార్షిక ఆదాయం లక్షన్నరగానూ, మాగాణి మూడున్నర ఎకరాలు, చెలక ఏడున్నర ఎకరాలుగా ఉండాలని సబ్ కమిటీ నిర్ణయించినట్టు సమాచారం ఇక పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నవారి వార్షిక ఆదాయం 2 లక్షలు ఉన్నవారికే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు సమాచారం. మరోవైపు పాత కార్డుల స్థానంలో కొత్తకార్డులు ఇవ్వాలని, అది కూడా స్వైపింగ్ మోడల్‌లో ఉండాలని నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు సబ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను అందరి ముందు ఉంచుతామని రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. సభ్యుల ఆలోచనలు, సూచనలను పరిగణలోకి తీసుకుని తుది విధివిధానాలను ఖరారు చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం. అలాగే సక్సెనా కమిటీ సిఫారసులను పరిశీలించాలని ఒక కుటుంబానికి ఒకే తెల్లరేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డు జారీకి ఎలాంటి విధివిధానాలు అమలు చేస్తున్నారన్నది కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. పక్క రాష్ట్రాల్లో రేషన్ కార్డు ఉన్నవారికి ఇక్కడ తీసివేయాలని కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

# బతుకమ్మ కానుకపై రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

ఆడపడుచులకు పెద్ద సంబురం కావటంతో వారికి ప్రభుత్వం తరపున కానుకలు ఇచ్చి వారి సంతోషంలో భాగం కావాలని యోచిస్తోంది. గతంలో బీఆర్ఎస ప్రభుత్వ హయాంలోనూ ఆడపడుచులకు బతుకమ్మ కానుక కింద చీరలు అందించారు. అయితే ఈ బతుకమ్మ చీరల వ్యవహారంలో అవినీతి జరిగిందని చీరల్లో నాణ్యత లేదని, వాటితో ఆడపడుచులు సంతృప్తిగా లేరన్న వాదనలు పెద్ద ఎత్తున రావటంతో రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ పండుగకు ఈసారి నుంచి చీరలను పంపిణీ చేయొద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అయితే చీలరకు బదులుగా ఏం ఇస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఏదైనా బహుమతి ఇద్దామా ఒకవేళ ఇస్తే ఏ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగదు రూపంలో ఇవ్వాలా లేదా వస్తు రూపంలో ఇవ్వాలా అన్నదానిపై కూడా ప్రభుత్వం సమాలోచన చేస్తోంది. మరోవైపు ఈ బతుకమ్మ బహుమలి ఎవరెవరికి ఇవ్వాలి అందుకు ఎలాంటి అర్హతలు ఉండాలన్న విషయంపైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ కోసం ఏటా సుమారు 370 కోట్లు కేటాయించినట్టు తెలుస్తోంది. అటు ఆడపడుచులకు బతుకమ్మ కానుక ఇవ్వటంతో పాటు మరోవైపు నేతన్నలకు ఉపాధి కల్పించినట్టవుతోందని ఈ చీరలు పంపిణీ చేసింది గత సర్కార్. అయితే ఈ బతుకమ్మ చీరల కోసం విడుదల చేసిన నిధులు పక్కదారి పట్టినట్టుగా ఆరోపణలు వచ్చాయి. మరోవైరు నాణ్యతలేని చీరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళామణులు వాటిని రోడ్డుపైనే దహనం చేసిన ఘటనలూ ఉన్నాయి. అయితే ఈ చీరలు ఇవ్వటం కంటే అందుకు ఖర్చు చేసిన నగదు చేతికి ఇస్తే పండుగ ఖర్చులకు ఆసరాగా ఉంటాయన్న వాదన కూడా ప్రజల్లో నుంచి వచ్చింది. మరోవైపు కొన్ని పండుగలకు ఇచ్చినట్టుగా ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని మహిళలు కోరారు. ఏపీలో సంక్రాంతి పండుగకు ఉచితంగా చక్కెర, నూనె, బెల్లం, నెయ్యి, శనిగలు, కందిపప్పు పంపిణీ చేశారు. ఏపీలోలాగే ఇక్కడ కూడా పండుగకు అవసరమయ్యే వస్తువులను అందిస్తే ఎలా ఉంటుందన్న యోచన కూడా ప్రభుత్వం చేస్తోంది. మరోవైపు ఇలాంటి కార్యక్రమాల్లో అవినీతి కూడా జరిగే అవకాశం ఉండటంతో నేరుగా ప్రజల అకౌంట్లలోనే పండుగ కానుకగా ఎంతో కొంత మొత్తం జమ చేస్తే సరిపోతుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఈ విషయంపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది.

# ప్రైవేటు స్కూళ్లలో ఈడబ్ల్యూఎస్ కోటా

ఈ ఉత్తర్వుల్ని కొట్టేసింది. దీన్ని తాజాగా సుప్రీంకోర్టు సమర్థించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రైవేటు స్కూళ్ల అసోసియేషన్ తరఫున దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపింది. ఇందులో దేశంలో వివిధ హైకోర్టులో వేర్వేరు ఉత్తర్వులు ఇస్తున్నాయని పిటిషనర్ తరఫున న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. విచారణ సందర్భంగా పేద విద్యార్థులు ఉత్తమ ప్రైవేటు స్కూళ్లలో చదువుకునేందుకు అర్హత ఉందని సీజే చంద్రచూడ్ తెలిపారు. సదుపాయాలు, మంచి విద్య అందకపోయినా ప్రభుత్వ స్కూళ్లలోనే వారు చదువుకోవాలా అని సీజే ప్రశ్నించారు. తన బాల్యంలో మరాఠీ మీడియం స్కూల్లోనే చదువుకున్నానని, అక్కడ మంచి విద్య, సదుపాయాలు అందడం వల్లే తాను ఆ తర్వాత ఢిల్లీ వర్సిటీకి ఉన్నత చదువుల కోసం వచ్చినా అక్కడ ఈశాన్య భారత విద్యార్థులతో మమేకం కాగలిగి భారత దేశమంటే ఏంటో అర్థం చేసుకోగలిగానని సీజే చంద్రచూడ్ వెల్లడించారు. లేకపోతే ఈశాన్య భారతం అంటే ఏంటో ఎలా తెలుస్తుందన్నారు. కాబట్టి పేద విద్యార్థులకు చిన్నతనంలో మంచి విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు స్కూళ్లలో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేయాలని ఆదేశిస్తూ దీనికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చారు.

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని వర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటన చేశారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి తమ లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ తరఫున స్పష్టం చేశారు.

### తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు

స్టాన్‌ఫోర్డ్ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రముఖ యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం వల్ల తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు పడతాయన్నారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు యూనివర్సిటీని భాగస్వామ్యం కోరినట్లు సీఎం రేవంత్ తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే తెలంగాణలో తాము ఆశించినట్లుగా స్కిల్స్ డెవలప్మెంట్ లో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం కేవలం రాష్ట్ర వృద్ధికే కాకుండా, ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో తెలంగాణలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్శిటీల లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సహకారంతో రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# తెలంగాణపై చంద్రబాబు ఫోకస్

కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా టీడీపీనే అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి నెల రెండవ శనివారం,ఆదివారం తెలంగాణలో ఉంటానని చంద్రబాబు తెలిపారు. పార్టీ నిర్మాణం పైనే దృష్టి సారిస్తామని, త్వరలో గ్రామస్తాయినుండి పార్టీ నిర్మాణం చేపడతామన్నారు. 15 రోజుల్లో తెలంగాణలో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. యువకులకు,బీసీలకు పెద్దపీట వేస్తామన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తరువాతనే టీటీడీపీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందన్నారు.

### కొద్దిరోజుల్లోనే పార్టీ అధ్యక్షుడి నియామకం

సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తరువాత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకాన్ని చేపడతామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పార్టీ నాయకులను చూసి చాలా రోజులైందని, అందరినీ చూసేందుకు వచ్చినట్టు చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని అభిమానులు, కార్యకర్తలు కోరుతున్నారని, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గడిచిన ఎన్నికల్లో పోటీ చేయలేదని వివరించారు. అనివార్య కారణాలు వల్ల పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదని, ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీని ఎలా బలోపేతం చేయాలన్న దానిపై నాయకులు దృష్టి సారించాలన్న చంద్రబాబు త్వరలోనే పార్టీ అధ్యక్షుడిని నియమిస్తానని స్పష్టం చేశారు. ఒకప్పుడు తెలంగాణలో తెలుగుదేశం బలమైన పార్టీగా ఉండేదని, కొన్ని కారణాల వల్ల బలహీనపడ్డామన్నారు. మళ్లీ పుంజుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సామరస్యపూర్వకంగా రెండు తెలుగు రాష్ట్రాల సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. ఏపీలో జరిగిన ఐదేళ్ల విధ్వంసాన్ని సరి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్టు చెప్పిన చంద్రబాబు తెలంగాణ నేతలను కలిసేందుకు అందువల్లే కొంత ఆలస్యమైందన్నారు

# ఆర్టీసి బస్సుల ప్రారంభోత్సవం





**కర్నూలు** శనివారం కర్నూల్ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మరియు పరిశ్రమల శాఖ మంత్రి కేజీ భరత్ పాల్గొన్నారు. నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ప్రజల ఇబ్బందులను గమనించి తమ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలకు బస్సులు కొనుగోలు చేయడం జరిగిందని. గత పాలకులు ఆర్టీసీ పట్ల నిర్లక్ష్య ధోరణి వహించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని. ఎమ్మెల్యే చరిత అన్నారు. గత పాలకులు దోచుకో... దాచుకో అన్న రీతిలో ప్రయాణికులను ఇస్టా రీతిలో ఛార్జీలు పెంచి తీవ్ర ఇబ్బందులకు ప్రయాణికులను గురి చేశారని ఆమె అన్నారు.అలాగే ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయడానికి గత పాలకులు కంకణ కట్టుకున్నారని కానీ తమ ప్రభుత్వం ప్రజా మద్దతుతో ఎన్నికైన ధృష్ట ప్రజా శ్రేయస్సు తమ లక్ష్యమని . గత పాలకులు ఖజానాను ఖాళీ చేయడంతో తమ ప్రభుత్వంప్రభుత్వానికి ఎంతో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ మా ముఖ్యమంత్రి అపరచాణు క్యుడు మొట్టమొదటిగా ప్రజల ఇక్కట్లు గమనించి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ సంస్థకు బస్సులు కొనుగోలు చేసి డిపోల వారీగా పంపడం జరిగిందని పాణ్యం ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా మా ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ అధికారులు నేతలు ప్రయాణికులు పాల్గొన్నారు

# నా కుటుంబమే నాపై దాడి చేస్తోంది

**శ్రీకాకుళం** నా కుటుంబమే నాపై దాడి చేస్తోంది. కుటుంబ వ్యవస్థలో భర్త నిర్ణయానికి భార్య కట్టుబడి ఉండాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వాణికి రాజకీయ ఆకాంక్ష ఎక్కువ. ఓ కూతురు పెళ్లి చేశాను.. మరో కూతురి పెళ్లి చేయాల్సిఉంది మైన్ను తన పేరు మీద మార్చాలని వాణి ఒత్తిడి చేసేది. క్వారీ వద్దకు వెళ్లి డబ్బులన్నీ తనకే ఇవ్వాలంటూ రచ్చ చేసేదని అయన అన్నారు. ఇంటి గేట్లు విరగ్గొట్టి తనపై హత్యాయత్నం చేశారని భార్య వాణి, కుమార్తె హైందవితో మరి కొందరిపై అయన పోలీసులకు పిర్యాదు చేసారు. తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు. మరోవైపు, దువ్వాడ శ్రీనివాస్ ఇంటి వద్ద భార్య వాణి, పిల్లల నిరసన కొనసాగింది. రాత్రంతా దువ్వాడ ఇంటి ఆరుబయటనే భార్య వాణి , పెద్ద కుమార్తె హైందవి నిద్రించారు. ఆ సమయంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంట్లోనే వున్నారు. సమస్యకు పరిష్కారం లభించేంత వరకూ ఇక్కడే ఉంటామని భార్యాబిడ్డలు అంటున్నారు

# శ్రావణమాసం భక్తుల రద్దీ

**జగిత్యాల** నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి వేకువజామును వచ్చి స్వామివార్ల దర్శనానికి క్యూలైన్లో బారులు తీరారు...

# సాగర్‌లో 26 గేట్లు ఎత్తివేత

**నల్గొండ** నాగార్జున సాగర్ లో వరద నీటి ప్రవాహం కొనసాగతోంది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం 588 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం..312.50 టిఎంసిలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 306.10.టీఎంసీలు. ఇన్ ఫ్లో :3,47,112. క్యూసెక్కులు. టోటల్ ఔట్ ఫ్లో 3,47,112. క్యూసెకులు. 26 క్రస్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

# పోలీస్ స్టేషన్ ముందే మహిళను లాఠీతో కొట్టిన పోలీసులు

**కరీంనగర్** కరీంనగర్ - మెట్ పల్లిలో గొడవ పడి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన భార్యభర్తలు.. భర్తతో గొడవపడిన మహిళను పోలీసులు లాఠీతో కొట్టారు. భార్యాభర్తలు గొడవపడుతున్న విషయం గమనించిన ఏఎస్సై ఎ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ గొడవను ఆపడానికి వచ్చి మహిళను లాఠీతో కొట్టి ఆమెపై చేయి చేసుకున్నారు.

# ఇసుక అక్రమ రవాణా విషయంలో క్షమించండి

### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కామెంట్స్

**తాడిపత్రి** తాడిపత్రి నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా చేయడం మానుకోండి.. అంటూ జెసి ప్రభాకర్ రెడ్డి ఒక వీడియో రిలీజ్ చేసారు. - అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే సంవత్సరం వరకు బయటికి రాకూడదు. పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తా. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎవరిని వదిలిపెట్టను. ఐదేళ్లు నాతో పాటు ఉండి పార్టీ కోసం చాలా కష్టపడ్డారు. - కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తా. - దయచేసి ఇసుక అక్రమ రవాణా విషయంలో నన్ను క్షమించండి అన్నారు

# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య

దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మి' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–ట్టై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.



# కెరీర్ చివరి దశలో ఉన్నా: అమీర్ ఖాన్



లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం సాయంత్రం సుప్రీంకోర్టులో ప్రదర్శించారు. ఈ సినిమాను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు ఇతర రిజిస్ట్రీ అధికారులు వీక్షించారు. వారితోపాటు దర్శకురాలు కిరణ్‌రావు, నిర్మాత అమిర్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. 'కరోనా సమయంలో షూటింగ్స్ లేక ఇంట్లో ఉన్నప్పుడు నాకొక ఆలోచన వచ్చింది. అప్పుడు నా వయసు 56 ఏళ్లు. కెరీర్ పరంగా చివరిదశ అనిపించింది. మహా అయితే ఇంకో 15 సంవత్సరాలు పని చేస్తా. 70 ఏళ్ల తర్వాత నా లైఫ్ ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ దేశం, సమాజం, పరిశ్రమ నాకెంతో ఇచ్చింది.



దానిని తిరిగి ఇవ్వాలనుకున్నా. ఒక నటుడిగా ఏడాదికొక సినిమా మాత్రమే చేయగలను. కానీ, ఒక నిర్మాతగా గొప్ప కథలను ప్రేక్షకులకు అందించాలనుకున్నా. అలా నూతన దర్శకులు, రచయితలు, నటీనటులకు అవకాశం ఇవ్వాలనిపించింది. అందుకు నేను వేసిన తొలి అడుగు 'లాపతా లేడీస్'. ఇలాంటి టాలెంట్‌ను నేను ప్రోత్సహించాలనుకుంటున్నా. ఏడాదిలో ఐదారు చిత్రాలు నిర్మించాలనుకుంటున్నా. ఆ రకంగా ఇలాంటి అద్భుతమైన సినిమాలను సమాజానికి అందించవచ్చని ఆమిర్‌ఖాన్ అన్నారు.కిరణ్‌రావు మాట్లాడుతూ 'ఈ సినిమా అంత సులభంగా పూర్తి కాలేదు. ప్రేక్షకులు దీనిపై ఆదరణ చూపిస్తారా లేదా అనే విషయంలో తొలుత మాకు ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే సినిమా, దానికి సంబంధించిన బిజినెస్ ఎంతో మారింది. ఇందులో స్టార్ హీరోలు, గ్లామర్ రోల్స్ లేవు కాబట్టి దీనిని డైరెక్ట్ ఓటీటీలోనే విడుదల చేయమని చాలామంది ఆమిర్‌కు సలహా ఇచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా మేము దీనిని థియేటర్‌లోనే రిలీజ్ చేసినందుకు ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు మాపై విశేష ఆదరణ చూపించారని అన్నారు. కిరణ్‌రావ్ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై తెరకెక్కించిన సినిమా ఇది. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటనను ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఇది. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు


# ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

## స్వల్పంగా గాయపడ్డ హీరో

దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాం÷–రగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.



# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్‌లుక్ విడుదల




మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెళిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# కేటీఆర్ జైలుకెళ్లక తప్పదు

## - కేంద్రమంత్రి బండి సంజయ్



- బిజెపి నాయకులను కార్యకర్తలను కేసీఆర్ ప్రభుత్వం హింసించింది
- గత ప్రభుత్వం తీరుపై రేవంత్ పగ తీర్చుకోకుంటే కాంగ్రెస్ తో యుద్ధం చేస్తాం
- వక్ఫ్ బోర్డు భూములు కబ్జా చాలావరకు కబ్జా కు గురయ్యాయి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లడం తప్పదా.? పీసీసీ చీఫ్, సిఎం రేవంత్ రెడ్డి ఆయన్ను జైల్లో వేస్తారనే నమ్మకం ఉందా.? ఇవన్నీ తెలియాలంటే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఏం అన్నారో తెలియాల్సిందే. శనివారం హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇతర పార్టీలను చీల్చి ప్రయోజనం పొందాలనే ఉద్దేశ్యం మాకు లేదని అన్నారు. అయితే మాజీ ఎంపీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు బెయిల్ అంశం మా బీజేపీకి ఏం సంబంధమని కేంద్ర మంత్రి సంజయ్ నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో నాతో పాటు అనేక మంది బీజేపీ కార్యకర్తలను అప్పటి ప్రభుత్వంలో షాడో ముఖ్యమంత్రిగా కొనసాగిన కేటీఆర్ చాలా హింసించారని సంజయ్ అనడం చూస్తే కేసీఆర్ , కేటీఆర్ లకు కష్టం కాలం తప్పేలా లేదు. ముఖ్యంగా బండి సంజయ్ , రేవంత్ రెడ్డిలను అప్పటి పోలీస్ అధికారులు అరెస్టు చేశారు. కనుక ఇప్పుడు సిఎం రేవంత్ వాటికి బదులు చెప్పి తిరుతారని బండి సంజయ్ అనడం అతిశయోక్తి కాదు. అందువల్లే త్వరలోనే మాజీ మంత్రి కేటీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉంది అని ధీమాగా అన్నారు. ప్రజా సమస్యలపై తాము పోరాడితే, కేటీఆర్ తమను జైల్లో వేసిన తీరును భాజపా కార్యకర్తలు, ప్రజలు ఎవరూ మర్చిపోలేదు అని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ బీఆర్ఎస్ పాపాలను కడిగేస్తారని లేని పక్షంలో కాంగ్రెస్ సర్కార్ పై నమ్మకం పోయిన రోజున హస్తం పార్టీతో తాము ఎంతటి యుద్ధం అయినా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కనుక ఒక్కటైతే బీజేపీ చేసే భయంకర యుద్ధానికి జవాబు చెప్పలేక ఉక్కిరి బిక్కిరి అయిపోతారని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ చర్చలు చేసిందని పార్టీ విలీనం అని వచ్చే వార్తలు అన్ని ఫేక్ న్యూస్ అని మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇన్ని రోజులు కెసిఆర్ పార్టీ విలీనం అని వచ్చిన ఫేక్ వార్తలకు తెర పడింది. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని కవిత బెయిల్ కు బీజేపీకి ఏం సంబంధం అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇక డిల్లీలో మాజీ మంత్రి సిసోడియాకు బెయిల్ వస్తే, బీజేపీకి సంబంధముందా అని నిలదీశారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదు అని హితవు పలికారు. ఇంకోవైపు నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ అధికారులకు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కారు నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదు అని బండి సంజయ్ అన్నారు. గత సర్కారులో ఆ పార్టీకి కొమ్ముకాసిన ఐఏఎస్ అధికారులకు మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య తేడా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇక అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బీఆర్ఎస్ చతికిలబడిపోతుందని అన్నారు. ఇక గ్రామ పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఫండ్స్ అన్ని కేంద్రం నుంచే వస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదని మండిపడ్డారు. పంచాయతీలు కేంద్ర నిధులతోనే నడుస్తున్నాయని మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే తమ బ్రాండ్ అంబాసిడర్లు అని స్పష్టం చేశారు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయో గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి అని ప్రజలను కోరారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామం అని బండి సంజయ్ అన్నారు. ఇక హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను ప్రభుత్వం ఓ కాంగ్రెస్ నేతకు అప్పగించిందని బట్టబయలు చేశారు. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదు అని రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి అని ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన తమ పార్టీకి లేదని కుండబద్దలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు కాబట్టి ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా.? వదులుకుంటారా.? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందని అన్నారు. పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా అని ప్రశ్నలు లేవనెత్తారు. ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ రిబ్బన్ కటింగ్ చేశారు కదా అని గుర్తు చేశారు. అసదుద్దీన్ ఒవైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలన్నారు. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం అని అడిగారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయని పూర్తి విచారణ చేస్తే అసలు వివరాలు బయటకొస్తాయని అన్నారు.

గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు అని బండి సంజయ్ అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే గాని వాస్తవాలన్నీ బయటకు రావు అని చెప్పారు. తాను అందరి మనిషిని అని కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను అని చెప్పారు.పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదు అని తెలిపారు. తన పార్లమెంట్ పరిధిలో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తా అని ప్రకటించారు. రాష్ట్ర అధక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారని హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం అని నిర్ధారించారు.

# రూ.100 కోట్ల విలువ చేసే

# భూదాన్ భూములకు ఎసరు

- వెలుగులోకి మేడ్చల్ ఎమ్మార్వో శైలజ నిర్వాకం
- ఎమ్మార్వో తీరుపై అనుమానంతో హోల్డ్ లో పెట్టిన కలెక్టర్
- నిషేధిత జాబితాలో ఉన్న 5.04 ఎకరాల భూదాన్ భూమిని పట్టా భూమిగా మార్చే కుట్ర
- భూదాన్ యజ్ఞబోర్డు అథారిటీ నుంచి క్లారిఫికేషన్ తీసుకోకుండానే కలెక్టర్ కు సిఫారసు చేసిన వైనం
- అంతర్గత విచారణలో భూదాన్ భూమిగా తేలడంతో నివ్వెరపోయిన కలెక్టర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓ వైపు ఏసీబీ రైడ్స్ జరుగుతున్నా రెవెన్యూ శాఖలోని అవినీతి అధికారులలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఇలాంటి అధికారుల కారణంగా ఇప్పటికే అత్యంత విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయి.నగర శివరులో రూ.100 కోట్ల విలువైన భూదాన్ భూమిని పట్టా భూమిగా మార్చేందుకు ఆ ఎమ్మార్వో ఏకంగా ఆర్డీవోను బురిడీ కొట్టించి జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్వోసీ తీసుకునే ప్రయత్నం చేసింది. కానీ కలెక్టర్ చాకచక్యంగా వ్యవహరించి తహసీల్దార్ సిఫారసులను హోల్డ్ చేయడంతో విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తులకు చేరకుండా ఆగింది. వంద కోట్ల విలువైన భూదాన్ భూమిని ధారాదత్తం చేసేందుకు మేడ్చల్ ఎమ్మార్వో శైలజ చేసిన కుట్రలపై మేడ్చల్ రెవెన్యూ అధికారులలో జోరుగా చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో అమలులో ఉన్న ఆర్ఓఆర్ యాక్ట్ - 2020 ప్రకారం తహసీల్దార్ కోర్టులు రద్దు కావడంతో 2022 నవంబర్ 25న వచ్చిన ఈ ఆర్డర్ పై గతంలో మేడ్చల్ తహసీల్దార్లుగా పనిచేసిన వారు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అలాగే రెవెన్యూ రికార్డులలో సర్వే నంబర్ 185లో 5.04 ఎకరాల భూమి భూదాన్ భూమిగా నమోదై ఉండడంతో తహసీల్దార్లు ఆ భూమి జోలికి వెళ్లలేదు. కానీ మొన్నటి ఎన్నికల తరువాత మేడ్చల్ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన శైలజ ఈ వ్యవహారాన్ని సెటిల్ చేసే బాధ్యతను తీసుకున్నారు. దానితో ఎన్ఓసి కోసం కలెక్టర్ కు సిఫారసు చేశారు. ఇలాంటి అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం

**-రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం**

**సిద్దిపేట:** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ.2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ.1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.



# వయనాడ్ బాధితులకు అండ

- క్షతగాత్రులకు మోడీ పరామర్శ
- ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
- సిఎం పినరయ్‌తో కలిసి సమీక్ష
- అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ



**తిరువనంతపురం (ప్రశ్న న్యూస్) :** కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు



సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం

- అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి
- అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు.

ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డి శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588